


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

THURS DAY 31TH JULY 2025 EDITOR: SHAIK.YACOOB PASHA PAGES: 12 VOLUME: 08 ISSUE: 125 COST: 3/- TELANGANA

గురువారం 31 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 125 వెల : రూ.3/- తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నిండుకుండలా నాగార్జునసాగర్

26 గేట్లు ఎత్తి నీటి విడుదల



# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు

### కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు -అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్,జూలై30

రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు- చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు- చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు- విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న

# ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



ఖమ్మం,జూలై30: రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులని పొందుపరిచామని వెల్లడించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఆరువేల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. సున్నా వడ్డీతో 65 లక్షల మంది మహిళలకు



# ట్రంప్ సుంకాల దాడి

### భారత్‌పై 25 శాతం విధిస్తున్నట్లు వెల్లడి



వాషింగ్టన్,జూలై30:

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టు నెగ్గించుకున్నాడు. భారత్‌పై సుంకాల చర్యలకు ఉపక్రమించారు. మన దేశ వస్తు వులపై 25శాతం సుంకాలు విధిస్తున్నట్లు- ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నట్లు- చెప్పారు. అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధి స్తోందన్నారు. భారత్ మిత్రదేశమే అయినా.. సుంకాలు ఎక్కువగా ఉన్నందున వారితో పరిమిత స్థాయిలో వ్యాపారాలు చేస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక

# వెట్టి విముక్తి రాష్ట్రంగా తెలంగాణ

### ఇందిరమ్మ ఇళ్లలో వారికి ప్రాధాన్యం

### సిఎం దృష్టికి సమస్య తీసుకెళతా

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



హైదరాబాద్,జూలై30:

తెలంగాణను వెట్టి చాకిరీ విముక్తి రాష్ట్రంగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించిన కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, ఆర్థిక సహకారం కూడా అందిస్తుందని

# ఘనంగా పంద్రాగస్ట్ వేడుకల నిర్వహణ

### గోల్కొండ కోటలో పకడ్బందీగా ఏర్పాట్లు

### అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు



# లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు

### సిట్ దాడుల్లో హైదరాబాద్ శివారులో భారీగా డబ్బు పట్టివేత

### 12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ.11 కోట్ల నగదు సీజ్



హైదరాబాద్,జూలై30:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు చోటుచేసుకుంది. మద్యంకేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కొత్త కోణాలు బయటపడుతున్నాయి. నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టిన సిట్ అధికారులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రాజ్ కెసిరెడ్డి సూచన మేరకు 12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ.11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో అక్రమ మద్యం నగదు డంప్‌ను గుర్తించారు. లిక్కర్‌స్కామ్‌లో ఏ-40 వరుణ్ పురుషోత్తం నోట సంచలన నిజాలు వెల్లడయ్యాయి. అతని వాంగ్మూలం ఆధారంగా తనిఖీలు చేపట్టిన అధికారులకు భారీగా నగదు పట్టు-బడింది. నగదు సీజ్ ఘటనలో చాణక్య, వినయ్ పాత్రపైనా సిట్ బృందం

# ఘనంగా పంద్రాగస్ట్ వేడుకల నిర్వహణ

హైదరాబాద్,జూలై30:
పంద్రాగస్ట్ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీనియర్ అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పించనున్నారని, అనంతరం చారిత్రాత్మక గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని, అందుకు కావాల్సిన ఏర్పాట్లపై అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని, ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతున్న సందర్భంగా తగిన భద్రత ఏర్పాట్లు-, ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ శాసనసభ, హైకోర్టు, రాజ్ భవన్, సచివాలయం, తెలంగాణ తల్లి విగ్రహాలు వంటి ప్రముఖ ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. గోల్కొండ కోటలో జరిగే అధికారిక వేడుకల్లో భాగంగా రాష్ట్ర వారసత్వం, దేశభక్తిని ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సాంస్కృతిక శాఖను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను దృష్టి పెట్టు-కొని అందుకు అవసరమైన అగ్నిమాపక భద్రతా సిబ్బంది, అగ్నిమాపక పరికరాలను అందుబాటు-లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు.దినోత్సవ వేడుకలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల గౌరవం మరియు వైభవాన్ని కాపాడటానికి ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## లిక్కర్ కుంభకోణంలో

# కీలక మలుపు

విచారణ చేపట్టింది. రాజ్ కెసిరెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు జూన్ 2024లో వినయ్ సాయంతో వరుణ్ రూ.11 కోట్ల నగదు ఉన్న 12 అట్ట పె-÷-టటె-లను ఆఫీస్ ఫైళ్ల పేరుతో దాచినట్టు- సిట్ అధికారులు గుర్తించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన వరుణ్ పురుషోత్తమ్‌ను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏపీ మద్యం స్కామ్‌లో రాజ్ కెసిరెడ్డి వసూళ్ల బృందంలో వరుణ్ కీలక వ్యక్తి. అతడి నుంచి సిట్ అధికారులు కీలక సమాచారం రాబట్టారు. వరుణ్‌పై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ కూడా జారీ చేసింది. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో లిక్కర్ స్కామ్‌కి చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకి వచ్చింది. మరి కొన్ని చోట్ల సిట్ సోదాలు నిర్వహించే అవకాశముంది. వైకాపా ప్రభుత్వంలో ముఖ్య నేతల పాత్రపై కూడా సిట్‌కు కీలక సమాచారం లభ్యమైనట్టు- తెలుస్తోంది. పూర్తి ఆధారాలతో త్వరలో కొందరు పెద్దతలకాయల పాత్ర కూడా బయటపడే అవకాశముందని సమాచారం.హైదరాబాద్‌లో సిట్ అధికారులు
సోదాలు చేసి భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ స్కాంలోవరుణ్ ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ కేసులో ఎ1గా ఉన్న కేశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వరుణ్, ఎ12 చాణక్య రూ. 11 కోట్లని 12 అట్టపెట్టల్లో దాచినట్లు- అంగీకరించారు. 2024 జూన్‌లో ఈ మొత్తం దాచినట్లుగా అధికారులు గుర్తించారు. శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ హౌస్‌లో సిట్ అధికారులు తనిఖీలు చేసి భారీగా అక్రమ మద్యం డంపును స్వాధీనం చేసుకున్నారు. ఈ గెస్ట్‌హౌస్ సులోచన ఫార్మ్, ప్రొఫెసర్ తగల బాల్‌రెడ్డి, పేరు మీద ఉన్నట్లు- సిట్ అధికారులు గుర్తించారు. లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు దూకుడు పెంచి హైదరాబాద్ నగరంలో భారీగా సోదాలు నిర్వహిస్తున్నారు. నగదు సీజ్ చేసి వరుణ్, చాణక్యలని అదుపులోకి తీసుకుని సిట్ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఈ విచారణలో పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

# గొర్రెల పంపిణీ కుంభకోణం కేసు

## హైదరాబాద్‌లో పలుచోట్ల ఇడి దాడులు

హైదరాబాద్,జూలై30: గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో హైదరాబాద్‌లోని ఆరుచోట్ల ఈడీ సోదాలు చేపట్టింది. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, ప్రధాన నిందితుడు మొయినుద్దీన్, పలువురి ఇళ్లలో అధికారులు తనిఖీలు చేశారు. తొలుత ఈ కుంభకోణంపై ఏసీబీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. గొర్రెల పంపిణీతో రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. 2015లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేల మంది లబ్ధిదారులకు సుమారు రూ.4వేల కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు- గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకంలో మొదటి నుంచి
అధికారులు, దళారులు కుమ్మక్కయి నిధులు స్వాహా చేసినట్లు- ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. కొంత మంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి, ఆ నిధుల్ని ఈ ముఠా స్వాహా చేసింది. ఈ నిధుల్ని బినామీ ఖాతాల్లోకి మళ్లించి అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు వెల్లడైంది. ఈ కుంభకోణంలో కొందరు పెద్దల పాత్ర కూడా ఉన్నట్లు- ఏసీబీ, ఈడీ అనుమానిస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో 10 చోట్ల ఈడీ దాడులు కొనసాగుతుండటం హాట్ టాపిక్‌గా మారింది. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఈడీ సోదాలు చేపట్టింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలతో గతంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. అనంతరం ఈడీ రంగంలోకి దిగి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకులు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. అందుకే మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే ఈడీ అధికారులు గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్ట్ చేశారు. గొర్రెల పంపిణీ విధివిధానాలు, ప్రభుత్వ నిధుల చెల్లింపులకు సంబంధించిన వివరాలను సేకరించే పనిలో పడ్డారు. ఈ పథకాన్ని అమలు చేయడంలో ఆర్థిక అవకతవకలు చోటు-చేసుకున్నట్లు అవినీతి నిరోధక శాఖ తన దర్యాప్తులో గుర్తించింది.గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు-



సమాచారం. అసలు లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్టు- ఆధారాలు లభించాయి. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు- ఏసీబీ దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ హస్తమూ ఉందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

# రష్యాలో భారీ భూకంపం

### రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదు
### సునామీ హెచ్చరికల జారీ
### రష్యా తీరంతో పాటు, జపాన్‌పైనా ప్రభావం
### అత్యవసర హెచ్చరికలు జారీ
### సైరన్ల మోతతో వీధుల్లోకి వచ్చిన జనం

మాస్కో,జూలై30: రష్యాలో భారీ భూకంపం బుధవారం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదైనది. రష్యా తీరంలోని కమ్చట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. 3 మీటర్ల ఎత్తులో అలలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అమెరికాలో 2011లో సంభవించిన తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద భూకంపం అని అధికారులు పేర్కొన్నారు. సముద్ర తీర ప్రాంతాల ప్రజలు అలర్ట్‌గా ఉండాలని రష్యా ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. భూకంపనాలకు ప్రజలు భయాందోళనతో వీధుల్లోకి పరుగులు తీశారు. ఇళ్లలోని క్యాబినెట్‌లు కూలిపోవడం, అద్దాలు విరిగిపోవడం, రోడ్లపై నిలిపిన కార్లు ఊగడం వంటి సిసి టివి ఫుటేజీలు విడుదల అయ్యాయి. ఈ నెలలో రష్యాలో అనేక భూకంపాలు సంభవించాయి. జూలై 20న రష్యాలో ఒక గంటలోపు ఐదు భూకంపాలు సంభవించాయి. భూకంప తీవ్రతకు పసిఫిక్ మహాసముద్ర తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. తూర్పు జపాన్ లో రైల్వే సర్వీసులు నిలిపివేశారు. అమెరికా, ఫిలిపీన్స్, ఈక్విడార్ లకు సునామి హెచ్చరికలు జారీ చేశారు. కాలిఫోర్నియా నుంచి వాషింగ్టన్ వర్క్ సముద్ర తీర ప్రాంతాల్లో అలర్ట్ జారీ చేశారు. యుఎస్ జియోలాజికల్ సర్వే భూకంప వార్తలను ధృవీకరించింది. భూకంపం వలన ఆయా దేశాల ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యానికి తీవ్ర అంతరాయం కలిగింది. రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 8.8గా నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈక్రమంలోనే రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ హెచ్చరికలు చేసిన కొద్దిసేపటికే రష్యా, జపాన్‌లను సునామీ తాకింది. జపాన్‌లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలియలేదు. భూప్రకంపనల నేపథ్యంలో పెట్రోపావ్లోవ్స్క్- కామ్చాట్స్కీ నగరంలోని భవనాలు కంపించాయని రష్యా మీడియా తెలిపింది. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది. కామ్చాట్స్కీ ప్రాంతంలో విద్యుత్, సెల్‌ఫోన్ సేవల్లో అంతరాయాలు ఏర్పడినట్లు- వివరించింది. అత్యవసర సేవల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటుచేసినట్లు- జపాన్ ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రకంపనలకు సంబంధించిన తీవ్రతను తెలిపే వీడియోలు తాజాగా బయటకు వచ్చాయి. ప్రపంచంలోనే ఈ స్థాయిలో భూకంపం రావడం 2011 తర్వాత మళ్లీ ఇప్పుడే. సునామీ హెచ్చరిక సైరన్లు మోగడంతో భయాందోళనకు గురైన ప్రజలు నివాస ప్రాంతాలను వీడుతున్నారు. స్థానిక గవర్నర్ వాలెరీ లిమారెంకో ప్రకారం.. సునామీ మొదట రష్యాలోని కురిల్ దీవులలోని ప్రధాన స్థావరమైన సెవెరో-కురిల్స్క్ తీర ప్రాంతాన్ని తాకింది. ఇక్కడి ఓడరేవు మునిగిపోయింది. ఈ ప్రాంతంలో దాదాపు 2వేల మంది ప్రజలు నివసిస్తున్నారని రష్యా అత్యవసర మంత్రిత్వశాఖ తెలిపింది. వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు- వెల్లడించింది. సఖాలిన్ ద్వీపంలోని నివాసితులను ఖాళీ
చేస్తున్నామని, అత్యవసర సేవలు పూర్తిసామర్థ్యంతో పనిచేస్తున్నాయని స్థానిక రష్యన్ అధికారి తెలిపారు. ఇక, సునామీ కారణంగా జపాన్‌లో 3 మీటర్ల వరకు అలలు ఎగసిపడుతున్నాయని అక్కడి వాతావరణ శాఖ తెలిపింది. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఎవరూ సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరికలు చేసింది.

# బెట్టింగ్ యాప్‌ల కేసు

## ఇడి విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్

హైదరాబాద్,జూలై30: బెట్టింగ్ యాప్‌ల కేసులో ఈడీ విచారణకు సినీనటుడు ప్రకాష్‌రాజ్ హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మనీ లాండరింగ్ జరిగినట్టు- ఈడీ అనుమానిస్తోంది. నిందితులుగా ఉన్న పలువురు సినీ ప్రముఖులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో బుధవారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు ప్రకాశ్ రాజ్ వచ్చారు. రానా జులై 23న విచారణకు రావాలని గతంలో ఈడీ నోటీసు ఇవ్వగా... ఆయన గడువు కోరారు. దీంతో ఆగస్టు 11న హాజరు కావాలని ఈడీ సూచించింది. ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసులో పేర్కొంది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ కొనసాగిస్తోంది. మొత్తం 29 మంది సినీనటు-లు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసిన సంగతి తెలిసిందే. వీరంతా పలు బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదమైంది. ఇప్పటికే తెలంగాణ పోలీసుల నుంచి ప్రాథమిక దర్యాప్తు వివరాలను ఈడీ సేకరించింది. వీరి ప్రమోషన్ల ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి మోసపోవడంతోపాటు- కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు రూ.వేల కోట్ల డబ్బు కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఆయా ఘటనల నేపథ్యంలో సినీప్రముఖులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఆయా కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు ఆరంభించింది. ప్రమోషన్లు చేసినందుకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు హవాలా మార్గంలో పలువురికి డబ్బు పంపించారనే కోణంలో ఆరా తీస్తోంది.



# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు

రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు- ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఎ÷-లాంట్స్ ఏర్పాటు-చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

# వెట్టి విముక్తి రాష్ట్రంగా తెలంగాణ

ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ప్రతి ఏడాది కేటాయిస్తున్న 3500 ఇందిరమ్మ ఇళ్లలో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతానని మంత్రి పేర్కొన్నారు. జాతీయ వెట్టి చాకిరి విముక్తి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ, తెలంగాణ అసంఘటిత కార్మికుల సంఘం, స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు బుధవారం నగరంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వెట్టిచాకిరి, అక్రమ రవాణా సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ను 8069 434343 ఆవిష్కరించారు. వెట్టి చాకిరిని నిషేధించి దశాబ్దాలు గడుస్తున్నా.. ఇప్పటికి కొనసాగడం అత్యంత దురదృష్టకరమని, మానవత్వానికి మచ్చ అని అభివర్ణించారు. ఇకనుంచి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి ప్రకటించారు. వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణా ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు. విముక్తి కలిగించిన కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం అందించనున్నామని, బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200కు పైగా పెట్టి చాకిరి విముక్తి కార్మికులు పాల్గొన్నారు. వారు
ఎదుర్కొన్న బాధల గురించి విన్న తర్వాత ప్రముఖ నటి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి మాటలు తన మనసును కదిలించాయని, ఈ మహిళలకు తన పూర్తి సహకారం ఉంటు-ందని అమల ప్రకటించారు. కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ మాట్లాడుతూ.. వెట్టిచాకిరికి పాల్పడుతున్న వ్యాపారులు, గుత్తిదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

రూ. 25 వేల కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు. గతంలో డ్వాక్రా గ్రూప్ సభ్యురాలుగా 18 సంవత్సరాలు ఉన్న మహిళలకు మాత్రమే అవకాశం ఇచ్చేవారని.. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు అవకాశం ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకే తగ్గిస్తూ 60 సంవత్సరాల వయసుని 65వ సంవత్సరాలకు పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు. కోటి మంది మహిళలని కోటీ-శ్వరులు చేయటమే మన ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఐదువేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించటం లేదని.. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. పేదల ఇంటి పెద్ద కొడుకులా తాను ప్రజలతో ఉంటానని హామీ ఇచ్చారు.

# ట్రంప్ సుంకాల దాడి

సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. ఏ దేశంలో లేని విధంగా వాణిజ్యపరంగా అక్కడ అడ్డంకులున్నాయి. రష్యా నుంచి భారీ స్థాయిలో సైనిక ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేస్తోంది. ఉక్రెయిన్‌పై దాడులను ప్రపంచమంతా ఖండిస్తోంది. భారత్, చైనాలు మాత్రం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటు-న్నాయి. అందుకే భారత్‌పై 25శాతం సుంకాలు అదనంగా పెనాల్టీ కూడా విధిస్తున్నాం. ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయని 'ట్రూత్ సోషల్' వేదికగా ప్రకటించారు. ఇటీవల భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలు ప్రకటించిన ట్రంప్.. ఆగస్టు 1ని డెడ్‌లైన్‌గా విధించిన విషయం తెలిసిందే. వీటికి సంబంధించి ఏప్రిల్‌లోనే ప్రకటన చేసినప్పటికీ.. చర్చల కోసం వీటి అమలుకు గడువు ఇచ్చారు. ఇక భారత్‌పై సుంకాల విషయంలో ఇటీ-వల స్కాట్లాండ్ పర్యటన సందర్భంగా మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్ సుంకాలు విధిస్తోందని, అలా చేయడం తగదన్నారు.

## నిండుకుండలా నాగార్జునసాగర్


నాగార్జునసాగర్,జూలై30:నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. బుధవారం కూడా మొత్తం 26 క్రస్ట్ గేట్లు- ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్‌లోకి ఇన్ ఫ్లో 1,68,988 క్యూసెక్కులు, ఔట్ ఎ÷-లో 3,13,016 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా.. ప్రస్తుతం 586.5 అడుగులు ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 302.91 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దీంతో సాగర్‌కు పర్యాటకుల రాక పెరుగుతోంది. ఇప్పటికే మంత్రులు ఉత్తమ్ తదితరులు పూజలు నిర్వహించి సాగర్ గేట్లు ఎత్తారు.

# ఇడి అదుపులో మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్

## సోదాల్లో భారీగా నగదు పట్టివేత

హైదరాబాద్,జూలై30
: మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్‌ను ఈడీ అదుపులోకి తీసుకుంది. కళ్యాణ్ ఇంట్లో సోదాలు అనంతరం నేరుగా ఈడీ కార్యాలయానికి తీసుకొచ్చారు. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, కాంట్రాక్టర్ మొయినుద్దీన్ తోకలిసి అక్రమాలకు పాల్పడినట్లు- తేల్చారు. రూ. 700 కోట్లు- స్కామ్ జరగడంతో మనీ లాండరింగ్ కోణంలో విచారణ చేస్తున్నారు. ఈడీ కార్యాలయంలో కళ్యాణ్‌ను ప్రస్తుతం విచారిస్తున్నారు.మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్ ఇంట్లో ఈడీ సోదాలు కొనసాగాయి. కళ్యాణ్ ఇంట్లో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు.. నగదు లెక్కింపు మెషిన్లు తీసుకెళ్లిన ఈడీ అధికారులు లెక్కింపు చేపడుతున్నారు.. నగదుతో పాటు-పలు డాక్యుమెంట్లు- స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. 2015లో అప్పటి ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ప్రజలకు సుమారు రూ.4,000 కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు- అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. అయితే, ఈ పథకాన్ని అమలు చేయడంలో ఆర్థిక అవకతవకలు చోటు-చేసుకున్నట్లు- అవినీతి నిరోధక శా తన దర్యాప్తులో గుర్తించింది. గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు- సమాచారం. అసలు లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్టు- ఆధారాలు లభించాయి. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు- ఏసీబీ దర్యాప్తులో తేలింది.

# గురుకుల బాలుర కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జూలై 30, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్ మీడియట్ 2025 %-% 2026 మొదటి విద్యా సంవత్సరానికి ఎం.పీ.సీ, బై.పీ.సీ. గ్రూపులలో మిగిలిన ఖాళీలను భర్తీ చేయడం కోసం ఈ నెల 31 తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. సుల్తానాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇదివరకే దరఖాస్తు సమర్పించిన విద్యార్థులు కూడా ఈ స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరు కావచ్చునని ప్రిన్సిపల్ స్పష్టం చేశారు. విద్యార్థులు తమ అన్ని అర్హతల సర్టిఫికెట్లతో ఈ నెల 31 తేదీన ఉదయం 9 గంటలకు గురుకుల జూనియర్ కళాశాలలో హాజరుకావాలని సూచించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యార్థుల దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేస్తారని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత, మెరిట్ లిస్టు ప్రకటించి, వెంటనే కౌన్సిలింగ్ నిర్వహించి, సీట్లు కేటాయిస్తారని తెలిపారు. అడ్మిషన్లన్నీ రిజర్వేషన్ ప్రకారం, పదవ తరగతిలో వచ్చిన మార్కుల ప్రాతిపదికన కేటాయించబడతాయన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకునే విద్యార్థుల అర్హతలు మార్చి 2025 సంవత్సరంలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో ఒకే ప్రయత్నంలో ఉత్తీర్ణులై ఉండాలి, విద్యార్థులు తమ స్వంత జిల్లా/ఉమ్మడి జిల్లాలో దరఖాస్తు చేసుకోవాలి, పదవ తరగతి తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులు కూడా ఇంగ్లీష్ మీడియం కళాశాలల్లో దరఖాస్తు చేసుకోవచ్చు, పదవ తరగతి మార్కుల మెమో, అవసరమైన సర్టిఫికెట్ లన్ని కౌన్సిలింగ్ సమయంలో సమర్పించాలి. దరఖాస్తు చేసుకొనే విద్యార్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతంలో సంవత్సరానికి రూ. 2,00,000, గ్రామీణ ప్రాంతంలో రూ. 1,50,000 మించకూడదు, ఇందుకు సంబంధించిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని 2025 జనవరి 1 వ తేదీన లేదా అంతకుముందు తేదీలో తహశీల్దార్ జారీ చేయాలి, విద్యార్థుల వయస్సు 2025 ఆగస్టు 31 తేదీ నాటికి 17 సంవత్సరాలు మించకూడదు, ఈ విషయంలో ఎస్సీ విద్యార్థులందరికీ ఒక సంవత్సరం సడలింపు ఇవ్వబడుతుందని తమ ప్రకటన లో పేర్కొన్నారు.

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**ప్రభుత్వ విద్యా సంస్థల్లో వెంటనే గ్యాస్ స్టవు లు ఏర్పాటు చేసుకోవాలి**
**ముస్తాబాద్ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్,ప్రైమరీ స్కూల్, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్,/ జూలై 30:(అక్షరం న్యూస్)**
పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ కేంద్రాలను ఆదర్శంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు,మధ్యాహ్న భోజనం వండే వంట గదులు, స్టోర్ రూమ్ లను స్వయంగా తిరిగి పరిశీలించారు.ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థుల హాజరు వివరాలు స్వయంగా పరిశీలించి అటెండెన్స్ తీసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,లి పాఠశాలలో ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని తద్వారా అన్ అకాడమీ క్లాసులు ప్రారంభించడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న బెంచీ లను ఇతర పాఠశాలలకు, నిరుపయోగంగా ఉంచిన కుట్టు మిషన్ లను కలెక్టరేట్ కు తరలించాలని ఆదేశించారు.పాఠశాల ఆవరణలో గల ప్లే గ్రౌండ్ కు సిమెంట్ ఫ్లోరింగ్ చేయించాలని, విద్యార్థులు భోజనం చేయడానికి డైనింగ్ రూమ్ లో బెంచీలు ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తే అవసరమైన నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. స్కూల్ డ్రైనేజీ పైప్ లైన్ మరమ్మత్తు చేయించాలని పేర్కొన్నారు.ప్రైమరీ పాఠశాలలో అంగన్వాడీ సెంటర్లలో గోడలకు వైట్ వాష్ చేయాలని కలెక్టర్ పంచాయతి సెక్రటరీని అదేవిధంగా అంగన్వాడి సెంటర్లో లైటింగ్ సరిగా లేనందున వెంటనే ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు.పాఠశాల ఆవరణలో గడ్డి మొక్కలు పిచ్చి మొక్కలు పెరగకుండా ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయాలని , అదే విధంగా మధ్యాహ్న భోజన పథకం లో భోజనం కట్టెల పై వుండకుండా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశామని కావున వెంటనే గ్యాస్ స్టవ్ లను ఏర్పాటు చేసుకొని బిల్లులు కలెక్టరేట్ సమర్పించాలని హెడ్ మాస్టర్ కు తెలియజేశారు.
ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,మండల విద్యాధికారి సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ రేవా నాయకులను సన్మానించిన ఎన్టీపీసీ రిటైర్డ్ ఉద్యోగులు!

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 30 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
ఎన్టిపిసి ఉద్యోగులకు అయ్యర్ పెన్షన్ ఇప్పించినందుకుగాను రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులను బుధవారం విశ్రాంత ఉద్యోగులు ఘనంగా సత్కరించారు.సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో 1.9.2014 తరువాత పదవీ విరమణ పొందిందిన ఎన్టీపీసీ వర్క్ మెన్ 90% ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ తోపాటు ఏరియర్స్ కూడా వచ్చిన సందర్భంలో %ౌ% హయ్యర్ పెన్షన్ కోసం పాటుపడిన రేవాఅధ్యక్షులు ఆకుల రాంకిషన్, ప్రదాన కార్యదర్శి సట్టు ముత్యాలు తో పాటు తిరుమల సురేందర్ గౌడ్, దుర్గం నర్సయ్య, డి ఎన్. పోచయ్య, దేవ లాలయ్య, ఏడెల్లి వెంకటేశ్వర్లు, హెచ్ వి. గోపాల్ రెడ్డి, అంబటి సత్యనారాయణలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగారేవా అధ్యక్షులు ఆకుల రాంకిషన్ మాట్లాడుతూ%ౌ% ఎన్టీపీసీ రామగుండం నుండి హయ్యర్ పెన్షన్ కై జాయింట్ ఆప్షన్ ఇచ్చిన 90 % మంది కార్మికులకు హయ్యర్ పెన్షన్ ఆర్డర్స్ రాగా మిగిత వారికి వచ్చే నెలలో వస్తాయని ఇది రేవా సాధించిన ఘన విజయమని అందుకురేవా సంయుక్త కార్యదర్శి చెప్యాల శ్రీపతి రావు చేసిన కృషిని మరియు రేవా నాయకులను అభినందించారు.ఇందుకు సహకరించిన ఈపీఎఫ్ఓ కరీంనగర్ అధికారులకు, ఎన్టిపిసి రామగుండం అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.
సన్మానించిన తోటి రిటైర్డ్ రేవా సభ్యులకు రాంకిషన్ ధన్యవాదాలు తెలిపారురేవా సీనియర్ ఉపాధ్యక్షులు సురేందర్ గౌడ్ మాట్లాడుతూ ఇలాగే %జూూ%-95 ప్రీ 1.9.2014 వారికి మరియు కొన్ని కారణాల వల్ల జాయింట్ ఆప్షన్ ఇవ్వని వారికి, జాయింట్ ఆప్షన్ ఇచ్చి డబ్బులు కట్టలేని వారందరికీ మరొక్క అవకాశం ఇచ్చి అందరికీ హయ్యర్ పెన్షన్ వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి కొమ్ము గోపాల్ అధ్యక్షత వహించగా టి. అశోక్, ఎం.



లక్ష్మయ్య గౌడ్, కే. రాజమల్లు, టి. రాజయ్య గౌడ్, ఈ. పురుషోత్తం రావు, టి. సుధాకర్, ప్రసాద రావు, కేకే రాజయ్య, ఏ. వీరమల్లు గౌడ్, భాస్కర్ రెడ్డి, జి. సత్తయ్య, జి. సాయిలు పాల్గొన్నారు.

# గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లతో గుండెల నిండా ధైర్యాన్ని ఇస్తున్న పాలన

## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం :నరేష్ నాయక్

**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 30/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మండలం, పీక్లా తండా గ్రామపంచాయతీ పరిధిలో బోడగుట్ట తండాలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళి నాయక్ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ, ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుల పోసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు గుగులోతు నరేష్ నాయక్ కొబ్బరికాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోయడం జరిగింది.రాష్ట్రంలోని ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రభుత్వానికి లబ్ధిదారుల దీవెనలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయి అని అన్నారు.మనసుంటే మార్గం ఉంటుంది,పేదవాడికి ఏది ముందు అవసరమో అది ఇస్తున్నాం.ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్ధవంతంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదల కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వ ఇండ్ల పథకం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ప్రజల ఆకాంక్షలకి అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు పోతోందని ఆయన అన్నారు.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం



సాధించేందుకు ప్రతి కార్యకర్త,నాయకుడు ఒక సైనికునిగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుగులోత్ బిచ్యా నాయక్,జగన్ నాయక్,ఇందిరమ్మ లబ్ధిదారులు, మేస్త్రి, తండావాసులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నీరుపేద కుటుంబానికి సహాయం అందించిన బాధవత్ పవన్ కళ్యాణ్

**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 30/అక్షరం న్యూస్ :**
-కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండా (ఎస్టీ కాలనీ)లో తల్లి లేని నిరుపేద కుటుంబానికి చెందిన గుగులోత్ వీరన్న-సునీత దంపతుల కుమార్తెన గుగులోత్ అంజలికి బుధవారం నాడు పెళ్లి ఐదు సంవత్సరాల కిందట తన తల్లిని కోల్పోయింది.అప్పటి నుంచి తండ్రి సంపాదన మీదే కుటుంబం నడుస్తుంది.తండ్రి రోజువారి కూలిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన కూతురి పెళ్లి ఖర్చులు కూడా పెట్టలేని పరిస్థితిలో ఉన్నదని కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బాదావత్ పవన్ కళ్యాణ్ నాయక్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి పెళ్లి అనంతరం జరిగే రిసెప్షన్ (విందు)కు 18 వేల విలువగల వంట సామాగ్రిను బుధవారం అంజలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# వివేకానంద పాఠశాల ఫామింగ్ ట్రిప్.



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) జూలై 30, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ పట్టణంలోని వివేకానంద పాఠశాల విద్యార్థులను ఫామింగ్ ట్రిప్ కు తీసుకొని వెళ్లడం జరిగిందని వివేకానంద విద్య సంస్థల డైరెక్టర్ భూసారపు రవీందర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు వ్యవసాయం పట్ల అవగాహన, రైతుల కష్టం గురించిన అవగాహన కలగాలని పాఠశాల విద్యార్థులను ఫామింగ్ ట్రిప్ కు తీసుకెళ్లడం జరిగిందని వివరించారు.ఈ కార్యక్రమంలో వివేకానంద పాఠశాల డైరెక్టర్ ఉమ, సుజాత, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.కె. ఇక్బాల్ తో పాటు అధ్యాపక బృందం,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమాణారావుకు సబ్బితం గ్రామస్తుల కృతజ్ఞతలు

**సబ్బితం జలపాతం అభివృద్ధికి రూ. 6 కోట్ల నిధులు మంజూరు**



**పెద్దపల్లి రూరల్ జూలై 30 అక్షరం న్యూస్**
పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలోని ప్రసిద్ధ జలపాతం అభివృద్ధికి రూ. 6 కోట్ల నిధులు మంజూరు చేసిన సందర్భంగా సబ్బితం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమాణారావును వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమాణారావు మాట్లాడుతూ, ప్రస్తుతం కేటాయించిన ఆరు కోట్ల రూపాయల నిధులు జలపాతం అభివృద్ధికి పూర్తిగా సరిపోకపోతే, మరిన్ని నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ నిధులు కేవలం జలపాతం వద్ద మాత్రమే పనులకు వినియోగిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, సబ్బితం ప్రధాన రహదారి నుండి గట్టుసింగారం జలపాతం వరకు ఉన్న మట్టి రోడ్డును పూర్తిగా బి.టి. రోడ్డు, సి.సి. రోడ్డుగా మార్చేందుకు మరో రెండున్నర కోట్ల రూపాయల (రూ. 2.5 కోట్లు) నిధులను త్వరలో మంజూరు చేయించి అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో సబ్బితం కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ చంద శంకర్, కందుల అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు కీర్తి హరీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్, కళ్లేపల్లి కిష్టయ్య, మాదాసి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రంలో అన్న వితరణ



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జూలై 30,అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పూర్వ ఇంటర్నేషనల్ డైరెక్టర్, లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా పట్టణం లోని వికలాంగుల పునరావాస కేంద్రంలోని చిన్నారులకు అన్న వితరణ చేశారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా బాబురావు నిరుపేదలకు, బలహీన వర్గాలకు తన సొంత డబ్బును విరాళంగా అందజేసి, అనేక సేవా కార్యక్రమాలతో సమాజ అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. రాబోయే కాలంలో లయనిజంలో వారు ఉన్నత పదవులు చేపట్టి, పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించే శక్తిని భగవంతుడు వారికి ప్రసాదించాలని, నిండు నూరేళ్లు, సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, లయన్స్ 320జి జి.ఈ.టి కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జోన్ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్లు మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, సభ్యులు పూసాల సాంబమూర్తి, దీకొండ భూమేష్, తమ్మనవేని సతీష్, ఏనుగు నరేందర్ రెడ్డి పునరావాస కేంద్రం బాధ్యులు శ్రీనివాస్, కళ్యాణి లతో పాటు చిన్నారులు పాల్గొన్నారు.

# ఆగస్టు 3న పెద్దపల్లి జిల్లాలో నీటిపారుదల శాఖ మంత్రి పర్యటన!?

## రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ జిల్లా కలెక్టర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
అంతర్గాం మండలం ముర్మూరు లో ఆయకట్టు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు మక్కాన్సింగ్ కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో క్రీడా ప్రాంగణం, అంబేద్కర్ చౌరస్తాలో మైదానంలో రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి చేస్తున్న ఏర్పాట్లను స్థానిక , అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, అంతర్గాం మండలం ముర్మూరు ప్రాంతంలో ఎస్సారెస్పీ కాల్వలు 17ఎల్, 27 ఎల్ క్రింద పాలకుర్తి ,అంతర్గం మండలం లో ఉన్న 13,386 ఎకరాల చివరి ఆయకట్టు భూములకు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం పూర్తయిందని, ఈ ప్రాజెక్టును నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు.ఆగస్టు 3న పెద్దపల్లి జిల్లాలో నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర మంత్రుల పర్యటనకు అవకాశం ఉందని, రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం, నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు వంటి కార్యక్రమాలను ఒకే చోట నిర్వహించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఈ ఈ ఎల్లంపల్లి స్వామి, తహసిల్దారులు రవీందర్, ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల భూ సేకరణ స్పీడ్ అప్ చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు కేటాయించే లే- ఔట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి**
**రోప్ వే నిర్మాణానికి అవసరమైన స్థలం పర్యాటక శాఖకు బదిలీ చేయాలి**
**కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారులు, ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అభివృద్ధి పనుల భూసేకరణ అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**






**ఖమ్మం జూలై 30 (అక్షరం న్యూస్)**

జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ స్పీడ్ అప్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారులు, ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అభివృద్ధి పనుల భూ సేకరణ అంశాలపై బుధవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, అవసరమైన భూ సేకరణ తదితర అంశాలను అధికారులు వివరించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ వర్కింగ్ మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల్లో రైతులు అంగీకరించిన స్థలం, ప్రభుత్వ పట్టా భూముల్లో పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతుల పొలాలకు ప్రత్యామ్నాయంగా ప్లాట్ లను కేటాయిస్తున్నామని అన్నారు. రైతులకు అందించే లేఔట్ ప్లాట్ లలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్ , విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతులకు లేఔట్ లో జరిగే అభివృద్ధి పనులు చూపించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు స్వచ్ఛందంగా అప్పగించేలా కృషి చేయాలని అన్నారు. లేఔట్ లో 10 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం పనులకు డిజైన్ ఫైనల్ చేయాలని అన్నారు. హైదరాబాద్ లోని ప్రైవేట్ లేఔట్ తరహాలో మన లేఔట్ అభివృద్ధి చేయాలని, ఈ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో స్పష్టమైన గడువు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రోప్ వే నిర్మాణానికి అవసరమైన స్థలం సేకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు ప్రత్యామ్నా యంగా వైద్య కళాశాల సమీపంలో ప్లాట్ లను ఇస్తున్నామని, అక్కడే హై వే కూడా వస్తుందని, మంత్రి చేతుల మీదుగా పట్టాల పంపిణీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పట్టాల పంపిణీ తరువాత వెంటనే పర్యాటక శాఖకు స్థలం బదలాయించాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జాతీయ రహదారుల ఎంట్రీ, ఎగ్జిట్, సర్వీస్ రోడ్ల నిర్మాణం జరగాలని అన్నారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, నేషనల్ హైవే మేనేజర్ దివ్య, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**మహిళల పేరిట సంక్షేమ పథకాలు అమలు**
**నేలకొండపల్లి డిగ్రీ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలు నాటి, మార్కెట్ యార్డులో మండల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేసిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం జూలై 30 (అక్షరం న్యూస్)**

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని, మహిళల పేరిట సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లతో కలిసి బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలు నాటారు. అనంతరం నేలకొండపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణ లో మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదల కష్టాలు చూసిన ప్రభుత్వం వారికి భరోసా కల్పించే విధంగా పాలన కొనసాగిస్తున్నదని అన్నారు. ప్రతి రోజు పేదల ముఖంలో చిరునవ్వు ఉండేలా తెలంగాణ రాష్ట్రంలో పాలన సాగుతోందని అన్నారు. ప్రతి ఇంటికి మహిళలు మహాలక్ష్మి లుగా ఎన్ని కష్టాలు వచ్చినా ఇండ్లను ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరిట ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. గతంలో దివంగత నేత వైఎస్సార్ హయాంలో లక్ష మంది మహిళలను లక్షాధికారులు చేస్తామనీ మాట ఉండేదని, ప్రస్తుతం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోయిన ఆర్థిక సంవత్సరంలో సున్నా వడ్డీతో 25 వేల కోట్ల రూపాయలు 65 లక్షల మంది మహిళ సంఘాల మహిళలకు అందించామని అన్నారు. గడిచిన 4 నెలల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం సున్నా వడ్డీ క్రింద 855 కోట్లు మహిళా సంఘాలకు విడుదల చేశామని అన్నారు. ప్రతి నియోజక వర్గంలో మహిళ శక్తి సంబరాలు నిర్వహిస్తూ సున్నా వడ్డీ సొమ్ము చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల్లో చేరే వయస్సును కనీస వయస్సు 15 సంవత్సరాలు గరిష్ట వయస్సు 65 సంవత్సరాలకు సవరించామని అన్నారు.

మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు, పెట్రోల్ బంక్, రైస్ మిల్ వంటి వ్యాపారాలలో అవకాశం కల్పిస్తున్నా మని, రైతులు పండించే ధాన్యం కొనుగోలు బాధ్యతలు కూడా మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యత కూడా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించా మని మంత్రి తెలిపారు. గత పాలకులు పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మంత్రి విమర్శించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి రేషన్ కార్డు జారీ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఒకేసారి పంపిణీ చేశామని అన్నారు. గత పాలకులు 10 ఏళ్ళలో రైతులకు 17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన పేదలందరికీ దశలవారీగా తప్పనిసరిగా అందించే బాధ్యత తనపై ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని, మన ఖమ్మం జిల్లాలో 19 వేల 690, పాలేరు నియోజకవర్గంలో 4 వేల 225 నూతనంగా పేదల కుటుంబాలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో 62 వేల కొత్త సభ్యులను నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రతి పేదవాడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుతో బియ్యం మాత్రమే కాకుండా ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ కార్యక్రమాలు కూడా అమలు అవుతాయని అన్నారు. రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులు ఎవరైనా ఉంటే తహసిల్దార్ కార్యాలయం లేదా మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతి పథకాన్ని మహిళల పేరిట అమలు చేస్తుందని, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం మహిళలకు అందించడం ద్వారా పేద కుటుంబాలు బాగు పడుతున్నాయని అన్నారు. కొత్త రేషన్ కార్డు వచ్చిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని అన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా పాలేరు నియోజకవర్గంలో అమలవుతున్నాయని అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ట్రస్టు ద్వారా మంత్రి సైకిళ్లను పంపిణీ చేశారని తెలిపారు.

నూతన రేషన్ కార్డు లబ్ధిదారులు పేద కుటుంబాలకు నూతనంగా రేషన్ కార్డులు అందిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చెరువు మాదారం గ్రామంలో 88.5 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామంలో 15 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మండ్రాజుపల్లి గ్రామంలో మండ్రాజుపల్లి నుండి కోరట్లగూడెం వరకు 2 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటి చైర్మన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.పరంజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కల్పించాలి





**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**ప్రభుత్వ వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలి**
**ఆధార్ బేస్ హాజరులో ప్రభుత్వ వైద్యులు నమోదు అవ్వాలి**
**అందుబాటులో ఉన్న ప్రతి మెషినరీ సద్వినియోగం చేసుకోవాలి**
**తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో సమీక్ష చేపట్టిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జూలై 30 (అక్షరం న్యూస్)**

మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో ఆసుపత్రుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. జిల్లాలో 4 ఏరియా ఆసుపత్రులు, 3 సామాజిక ఆరోగ్య కేంద్రాలు వైద్య విధాన పరిషత్ ద్వారా నిర్వహింప బ బడుతున్నాయన్నారు. సత్తుపల్లి, మధిర, కల్లూరు ఏరియా ఆసుపత్రుల నూతన భవనాల నిర్మాణం పూర్తయి, ప్రారంభానికి సిద్ధం అయ్యాయన్నారు. ప్రారంభానికి ముందే త్రాగునీరు, పవర్ సప్లయి, టాయిలెట్స్ తదితర మౌళిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉండేట్లు, చిన్న చిన్న పనులు మిగులు ఉంటే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. త్రాగునీటికి మిషన్ భగీరథ ద్వారా ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో వైద్యులందరూ ఆధార్ ఆధారిత హాజరు యాప్ లో నమోదు అవ్వాలని అన్నారు. అనుమతి, సమాచారం లేని గైర్హాజరు అవరాదని, క్షేత్ర స్థాయిలో వెళ్ళవలసి వస్తే, హాజరు నమోదు పిదప వెళ్లాలని అన్నారు. ప్రతిరోజూ హాజరు నివేదిక సమర్పించాలని కలెక్టర్ అన్నారు. అందుబాటులో ఉన్న పరికరాల ఆడిట్ చేయాలని, మరమ్మత్తులో ఉన్న పరికరాల వివరాలు దృష్టికి తేవాలని, ప్రతి పరికరం పనిచేసే విధంగా మరమ్మతులు పూర్తిచేసుకుని, సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. అవసరమైన మందులు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఏవైనా మందులు అందుబాటులో లేక,సరఫరా లేకుండా ఉన్నట్లయితే, స్థానికంగా కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, బయటి మందులు రోగులకు రాయకూడదని అన్నారు. పరీక్షలు టి హబ్ కు పంపేవి కాకుండా, ఆసుపత్రుల్లో కిట్లు ఉన్నవి అక్కడే చేయాలని కలెక్టర్ తెలిపారు. టెస్టింగ్ పరికరాలు కావాల్సినవి అందుబాటులోకి తెస్తామన్నారు. మేజర్ ఆపరేషన్లు చేపట్టాలన్నారు. బ్లడ్ బ్యాంక్, డయాలసిస్ యూనిట్, మార్చురీ ల ఏర్పాటుకు అవసరమైన చోట ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రభుత్వ వైద్యులు సేవాదృక్పథంతో పనిచేయాలని, తమ వైఖరి మార్చుకోవాలని కలెక్టర్ అన్నారు. ఒక్కొక్కటిగా గ్యాప్ లన్ని పూరిస్తామన్నారు. ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని మంచి ఫలితాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇంటర్మీడియట్ లో తక్షణ ప్రవేశాలు

**ఖమ్మం జూలై 30 (అక్షరం న్యూస్)**

టేకులపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రస్తుతం విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ లో తక్షణ ప్రవేశాలు చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ ఎం. సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న ఎంపీసీ, బైపిసి గ్రూపుల్లో ఎంపికైన వారికి సీట్లు కేటాయిస్తామని తెలిపారు. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి ఉండాలని, నేడు ఉదయం 9 గంటలకు నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు అసలు ధ్రువీకరణ పత్రాలు ,మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, మూడు సెట్లు జిరాక్సులతో టేకులపల్లి గురుకుల సాంఘిక సంక్షేమ కళాశాల హాలో హాజరు కావాలని తెలిపారు అదేరోజు సాయంత్రం నాలుగు గంటలకు అర్హుల జాబితా ప్రదర్శిస్తామని తెలిపారు.

## ఆగస్టు 2న జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మం జూలై 30 (అక్షరం న్యూస్)**

హెచ్ సిఎల్ టెక్ ఆధ్వర్యంలో 2023-24, 2024-25 విద్యా సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు సాఫ్ట్వేర్ రంగంలో ఐటీ, డిపిఓ ఉద్యోగాల్లో అవకాశం కల్పించడం కోసం ఆగస్టు 2న స్థానిక నయా బజార్ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి కె. రవిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిసి, ఎంఇసి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి, ఒకేషనల్ గ్రూప్ విద్యార్థులు, 75 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని, ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 2న నయాబజార్ జూనియర్ కళాశాలలో ఉ. 9.00 గంటలకు ఎస్ఎస్సి పాస్ మెమో, ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్/ఆన్లైన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ నకలు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్ లతో హాజరుకావాలని ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి అన్నారు. ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం హెచ్ సి ఎల్ ప్రతినిధి ఫోన్ నెంబర్లు 8341405102/7981834205 లను సంప్రదించాలని ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పట్టుదలకు కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువులో రాణించాను**
**సమర్థవంతంగా విధుల నిర్వహణకు క్షేత్రస్థాయి అనుభవం దోహదపడుతుంది**
**2024 ఐఏఎస్ బ్యాచ్ లో 11వ ర్యాంక్ సాధించిన సాయిశివాని అభినందించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జూలై 30 (అక్షరం న్యూస్)**

మనలో ఉన్న పట్టుదలకు, కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. 2024 ఐఏఎస్ బ్యాచ్ లో 11వ ర్యాంక్ సాధించిన తెలంగాణ, వరంగల్ కు చెందిన ఇ. రాజు, రజిత దంపతుల కుమార్తె ఇ. సాయి శివాని తల్లిదండ్రులతో కలిసి బుధవారం ఖమ్మం కలెక్టరేట్, కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్, సాయి శివాని, ఆమె తల్లిదండ్రులకు శాలువా కప్పి కలెక్టర్ సన్మానించి అభినందనలు తెలిపారు. ఐఏఎస్ బాధ్యతలు, ట్రైనింగ్, పరిపాలన విధులు ఏ విధంగా ఉంటాయో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆమెకు వివరించారు. క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకున్నప్పుడే ప్రభుత్వ అధికారి, తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించగలరని అన్నారు. అధికారులు ప్రజలకు సేవలు అందించడానికి ఎంతో అవకాశమున్నదని, నేనేం చేస్తున్నాను, సమాజం నా నుండి ఏం ఆశిస్తున్నది, నా పరిధిలో ఏం చేయగలను అన్నది ఆలోచించాలన్నారు. ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉన్నప్పుడే విధుల నిర్వహణ చేయగలమని, వృత్తికి న్యాయం చేయగలమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఆయన సూచించారు. మనం చేసే పనిలో అనేక ఇబ్బందులు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడాలి అని అన్నారు. సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తిని ఇచ్చేవారు ఉన్నారని, మనల్ని కష్టపడి చదువించిన తల్లిదండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని అన్నారు. చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఐఏఎస్ ఫస్ట్ ర్యాంక్ పాస్ అయ్యానని అన్నారు. మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.



# లింగాపూర్ గ్రామ అభివృద్ధి కోసం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రికి వినతి..!

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 30 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



బిజెపి రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పోచం బుధవారం ఢిల్లీలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కార్యాలయంలో జి. కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లింగాపూర్ గ్రామ అభివృద్ధి కోసం తగిన నిధులను కేటాయించే విధంగా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు అయిన ఎన్టీపీసి మరియు సింగరేణి సంస్థలకు ఆదేశాలు జారీ చేయాలని మంత్రి ని కోరారు.ప్రభావిత గ్రామమైన లింగాపూర్ కు చెందిన ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ఎన్టీపీసి సంస్థ ద్వారా లింగాపూర్ నుండి గోదావరి పంప్ హౌస్ వరకు సుమారు 3 కిలోమీటర్ల సీసీ రోడ్డు మరియు దానికి ఇరువైపులా సైడ్ డ్రైన్స్ నిర్మించే విధంగా ఎన్టిపిసి సంస్థ కి ఆదేశాలు ఇవ్వాలని..అలాగే సింగరేణి సంస్థ ద్వారా లింగాపూర్ నుండి మేడిపల్లి ఒసిపి-4 వరకు సీసీ రోడ్డు నిర్మించేందుకు సింగరేణి సిఎండి హైదారాబాద్ గారికి తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు...ఈ రహదారి ద్వారా సుమారు 17 గ్రామాల మత్స్యకారులు గోదావరి గంగలో చేపల వేట కోసం ప్రయాణించేందుకు, అలాగే 17 గ్రామాల ప్రజలు పుణ్యస్నానాలు, మరియు కర్మకాండలు నిర్వహించేందుకు ఇది ప్రధాన మార్గమని ఆమె వివరించారు...లింగాపూర్ గ్రామ అభివృద్ధికి ఎన్టీపీసి, సింగరేణి సంస్థల సహకారం అవసరమని, దీనికి మీరు సహకరించాలని మంత్రి గారిని రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఈ సందర్భంగా కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.

# ఎన్టిపిసి సచ్ దేవా స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీ పరిధిలోని సచ్దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం కంటి పరీక్షలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో కనుల సంబంధిత సమస్యలను గుర్తించి ముందస్తు చికిత్సకు అవకాశం కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ సేవా కార్యక్రమాన్ని ఐవీ వైఫ్ చారిటబుల్ ట్రస్ట్ హనుమాన్ నగర్ వారు ఎన్టీపీసీ సహకారంతో నిర్వహించారు. ఉచితంగా విజన్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన విద్యార్థులకు చికిత్స మార్గాలు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందన్ కుమార్ సమంత, కార్యనిర్వాహక సంచాలకులు (రెండింగ్ అండ్ ట్రైనింగ్), ఎన్టీపీసీ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అతిథులుగా డాక్టర్ శాంతన (ఉప మహా ప్రబంధకులు), తౌసీఫ్ (ఉప నిర్వహణాధికారిటౌన్షిప్), కె.వి.ఎం.కె. (వ్యవస్థాపక అధికారి మానవ వనరులు) హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు.విద్యార్థుల దృష్టి ఆరోగ్యం, బోధనాపరమైన ప్రగతిలో దృష్టి శక్తి ఎంత ముఖ్యమో ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు. సచ్దేవా పాఠశాల ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు.

# ఐఎఫ్ బిలో ముగిసిన వర్క్ షాప్

## సర్టిఫికెట్లు ప్రదానం చేసిన డైరెక్టర్ వెంకట్ రెడ్డి

**శేరిలింగంపల్లి జూలై 30 అక్షరం ప్రతినిధి**



దూలపల్లి లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ సెంటర్లో క్వాలిటీ ప్లాంటింగ్ మెటీరియల్ ప్రొడక్షన్ ఇన్ ఫారెస్ట్ నర్సరీ అనే అంశంపై మూడు రోజులపాటు నిర్వహించిన వర్క్ షాప్ బుధవారంతో ముగిసింది. మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ (ఎం ఓ ఈ ఎఫ్ సి సి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ఐ ఎఫ్ బి డైరెక్టర్ ఇ.వెంకట్ రెడ్డి(ఐఎఫ్ఎస్) సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఎంతోకాలంగా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన రైతులు సైతం తమ శిక్షణ తరగతుల్లో పాల్గొని అటవీ జాతి మొక్కలపై పూర్తి అవగాహన పెంచుకుంటున్నారన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన రైతులు తాము సొంతంగా నర్సరీలు ఏర్పాటు చేసుకొని నాణ్యమైన అటవీ జాతి మొక్కలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కాగితం, ఫర్నిచర్, ప్లైవుడ్ పరిశ్రమలకు కలప అవసరం చాలా ఉందని ఇందుకోసం అత్యంత వేగంగా పెరిగే కలప జాతులను తాము ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న అవసరాలకు ఐదు శాతం కూడా అడవుల నుంచి కలప అందడం లేదని కేవలం ఆగ్రో ఫారెస్ట్రీ మాత్రమే ఈ అవసరాన్ని తీర్చగలుగుతుందన్నారు. నేడు హర్యానా పంజాబ్ వంటి రాష్ట్రాలు కేవలం ఆగ్రో ఫారెస్ట్ ద్వారానే దేశం యొక్క అవసరాలను తీరుస్తున్న విషయాన్ని మన రైతులు గమనించాలన్నారు. తెలంగాణ భూములు అటవీ జాతి మొక్కలకు ఎంతో అనుకూలంగా ఉన్నాయని, రైతులు ముందుకు వస్తే ఇక్కడే కలప ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు అవుతాయన్నారు. ఈ సందర్భంగా శిక్షణ అందుకున్న రైతులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ అటవీ జాతులు, పండ్ల మొక్కల పెంపకంలో తాము పొందిన శిక్షణ అత్యంత విలువైనదని హర్షం వ్యక్తం చేశారు. ఈ రంగంలో పనిచేస్తున్న సీనియర్ సైంటిస్టులతో తమకు శిక్షణ తరగతులు నిర్వహించడంతోపాటు నర్సరీ నిర్వహణ అంటు మొక్కల తయారీ, చీడపీడల నివారణ వంటి అంశాలపై అత్యుత్తమ శిక్షణను అందించారన్నారు. తమ వద్ద ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా భోజన వసతులతో పాటు ప్రయాణ చార్జీలు సైతం అందించారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సైంటిస్టులు డాక్టర్ స్వప్నెందు పట్నాయక్, డాక్టర్ పంకజ్ సింగ్,డాక్టర్ కే.శివ ప్రసాద్ తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైవర్స్ ఏ చిన్న తప్పు చేసినా..

# స్కూల్ యాజమాన్యందే బాధ్యత.

### ప్రతి స్కూల్ బస్సులోను తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను అమర్చాలి.

### పాఠశాలల, కళాశాల బస్ ల డ్రైవర్ల రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: పెద్దపల్లి డీసీపీ కరుణాకర్

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జూలై 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని స్కూల్,కళాశాల యజమానులు, బస్ డ్రైవర్లకు బుధవారం అవగాహన సదస్సు కార్యక్రమం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని అడ్డగుంట పల్లి లోని ఆద్య బంకెట్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికిపెద్దపల్లి డీసీపీ కరుణాకర్ , గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై పలు ఆదేశాలు, సూచనలు చేశారు.స్కూల్, యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్ఫోన్లు ఉపయోగించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్ లలో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. బస్సులో సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని డీసీపీ గారు పేర్కొన్నారు.

స్కూల్ బస్సు డ్రైవర్ లకు పోలీస్ వారి తరుపున ముఖ్యమైన సూచనలు చేశారులి

పిల్లల భద్రత కోసం మీరు ట్రాఫిక్ నియమాలను పాటించాలి, విద్యార్థులను ఎక్కించేటప్పుడు మరియు దించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి మరియు బస్సును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.

ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సిగ్నల్స్ వద్ద, మూల మలుపుల వద్ద, ప్రధాన కూడల్లా వద్ద వేగాన్ని నియంత్రించండి.

విద్యార్థుల భద్రత కోసం విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు మరియు దిగేటప్పుడు జాగ్రత్త వహించండి. బస్ పూర్తిగా ఆగిన తరువాత పిల్లలను ఎక్కించడం, దించడం కోసం ఒక వ్యక్తిని విద్యార్థులకు సహాయం గా ఏర్పాటు చేయాలి.

బస్సును ప్రతిరోజూ తనిఖీ చేయండి. టైర్లు, బ్రేక్లు మరియు ఇతర ముఖ్యమైన భాగాలను పరిశీలించండి. ఏవైనా సమస్యలు ఉంటే, వాటిని యాజమాన్యం కు చెప్పి వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోండి.

విద్యార్థులను అప్రమత్తంగా ఉంచడం కోసం విద్యార్థులకు బస్సు భద్రతా నియమాల గురించి అవగాహన కల్పించండి. బస్సులో ప్రవర్తన ఎలా ఉండాలో వారికి చెప్పండి.

విద్యార్థులు మీ బస్సులో సురక్షితంగా ప్రయాణించేందుకు మీరు బాధ్యత వహించాలి అనే విషయం గుర్తుంచుకోండి.

మొదటగా ప్రథమ చికిత్స కిట్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచండి. బస్సులో అగ్నిమాపక యంత్రం ఉందని ఉంచుకోవాలి.డ్రైవింగ్ చేసేటప్పుడు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండండి.

సమయపాలన పాటిస్తూ సమయానికి బస్సును నడపడానికి ప్రయత్నించండి.

విద్యార్థులతో ఓపిక, సహనం గా ఉంటూ మంచి ప్రవర్తన తో ఉండండి.

పిల్లలకు ఏదైనా సమస్య తలెత్తితే, దానిని పరిష్కరించడానికి, యాజమాన్యం, తల్లితండ్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నించండి.

మీకు అవసరమైనప్పుడు తగినంత విశ్రాంతి తీసుకోండి.

బస్సులో భద్రత యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు ఎప్పటికప్పుడు గుర్తు చేయండి, అవగాహన కల్పించండి.

సూచనలను అనుసరించడం ద్వారా, మీరు పాఠశాల బస్సును సురక్షితంగా నడపగలరు మరియు విద్యార్థుల రక్షణ, భద్రత సురక్షితంగా ఉంటుంది.

స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం మత్తులో స్కూల్ బస్సులు నడిపినట్లు గుర్తిస్తే అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని, ఏదైనా ప్రమాదం జరిగితే స్కూల్ యాజమాన్యం పైన కేసు నమోదు చేస్తామని తెలిపారు.

రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తులపై నమోదు చేయు కేసులు మరియు శిక్షలులి

అతివేగంగా అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి ప్రమాదానికి గురి చేయడం వలన శిక్షలకు గురవుతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, మంథని సీఐ రాజు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు, గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, భూమేష్ అనూష, ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గా ఎస్సై వెంకటేష్ కమాన్పూర్ ఎస్సై ప్రసాద్ రామగిరి ఎస్సై శ్రీనివాస్, మంథని ఎస్ఐ రమేష్ ముత్తారం ఎస్సై నరేష్, స్కూల్స్ కళాశాల ప్రిన్సిపల్స్ ,డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.




# మధ్యవర్తిత్వంతో సమస్యలు సులభంగా పరిష్కరించవచ్చు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత.

## మధ్యవర్తిత్వానికి సంతకాల సేకరణ

**పెద్దపల్లి టౌన్ జూలై 30 అక్షరం న్యూస్**



మధ్యవర్తిత్వము ద్వారా ఎలాంటి కేసులనైనా సులభంగా పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు బుధవారం జిల్లా కోర్ట్ ఆవరణలో మధ్యవర్తిత్వంపై అవగాహనా సదస్సును నిర్వహించారు ఈ సదస్సును కే.స్వప్నరాణి కార్యదర్శి జిల్లా న్యాయసేవాధికార సంస్థ వారితో కలిసి కార్యక్రమంలో మాట్లాడారు మధ్యవర్తిత్వంతో సమస్యలు సులభంగా పరిష్కరించవచ్చాని ఈ మధ్యవర్తిత్వంను ప్రజలకు చేరవేయాలని నేడు ఈ సదస్సును ఏర్పాటు చేసామని అన్నారు అలాగే మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు ముఖ్యంగా ఫామిలీ మేటర్స్ కు అనగా భార్య భర్తల గొడవలు పడి ఫామిలీ కోర్ట్స్ లలో కేసులు ఫైల్ చేయడం కుటుంబ సమస్యల ఆస్తి తగాదాల కేసులను పరిష్కరిచ్చుకోవచ్చని తెలిపినారు భార్య భర్తకు ఫైనాన్సియల్ ఇండిపెండెన్స్ ఉండడం ఇండివిజల్ ఫైనాన్స్ స్టేటస్ ఉండడం ఇగో ప్రాబ్లమ్స్ రావడం ముఖ్యంగా భార్య భర్తల గొడవలలో వాళ్ళ వాళ్ళ తల్లి తండ్రుల వాళ్ళ కూడా తగాదాలు పెరిగిపోవడం జరుగుతుందని అన్నారు న్యాయమూర్తి మాట్లాడుతూ గతములో న్యాయమూర్తి ఇంచార్జి జడ్జిగా హైద్రాబాద్లో పనిచేసినపుడు 32 జంటలకు ముట్యుయల్ కాన్సెంట్ ద్వారా డివోర్స్ గ్రాంట్ చేయడం జరిగిందని తెలిపినారు విడాకులు తీసుకున్న భార్య భర్తలు మంచిగానే వుంటారు కానీ వారి పిల్లలు ఎంత చెప్పలేని ఇబ్బంది పడుతారో మరియు వారి మానసిక పరిస్థితి గురుంచి మరియు వారు ఫ్యూచర్ లో ఎలా డెవలప్ అవుతారాలో ఎవరికీ తెలియదని చెప్పారు ఉదాహరణగా 10 కేసులు మధ్యవర్తిత్వం కు రెఫెర్ చేస్తే కనీసం ఒకటో రెండో కేసులను సెటిల్ కావడం జరుగుతుందని తెలిపారు అలాగే ఆస్తి పంపకాల కేసులలో చిన్న చిన్న తగాదాలు 5 గజాలులేదా ఒక గజానికి కూడా కోర్టుకు రావడం జరుగుతుంది ఇలాంటి కేసులను మీడియేషన్ ద్వారా కూడా సెటిల్ చేసుకోవచ్చని తెలిపినారు అలంటి కేసులలో ఇరు వర్గాలని కూర్చోబెట్టి వారి న్యాయ వాదుల సమక్షంలో మీడియేషన్ ద్వారా కూడా సెటిల్ చేసినట్టయితే వారికీ సమయం కలిసి వస్తుందని తద్వారా మానసిక ప్రశాంత కూడా కలుగుతుందని తెలిపారు అలాగే ప్రతి ఒక న్యాయవాది కూడా వాళ్ళ వాళ్ళ కేసులను మీడియేషన్ ద్వారా సెటిల్ చేసుకోవాలని సుంచించారు అలాగే సదస్సుకు హాజరైన కక్షిదారులు కూడా తమ తమ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలి కోరారు ఎక్కువ కేసులను మీడియేషన్ ద్వారా శాశ్వతముగా పరిష్కారము చేసుకోవాలని కోరారు అలాగే ఈ సదస్సుకు హాజరైన న్యాయ మూర్తులు మరియు న్యాయవాదులందరు కూడా మీడియేషన్ కు సపోర్ట్ చేస్తామని సంతకాలు చేసారు. అలాగే సంతకము చేసిన ప్రతి న్యాయవాది కూడా ఒక కేసును మీడియేషన్ ద్వారా సెటిల్ చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో లకిడి భాస్కర్, కోటగిరి శ్రీనివాస్, అధ్యక్ష, కార్యదర్శులు, మర కిషోర్, గవర్నమెంట్ ప్లీడర్ , కే.శ్రీధర్ , లోక్ అదాలత్ సభ్యులు, ఇతర న్యాయవాదులు, పట్టెం రవీందర్ , చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జిల్లా కోర్ట్ మరియు కోర్ట్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి - ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గౌతమి నగర్లోని కేసి పుల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కే.సి. పుల్లయ్య విద్యాలయ పాఠశాల ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. ఈ సమావేశానికి ఫౌండేషన్ సెక్రటరీ కే అనిల్ కుమార్ అధ్యక్షత వహించగా సీఈవో డాక్టర్ సుధారాణి ట్రస్ట్ చైర్మన్ జీవి చలపతిరావు మేనేజింగ్ ట్రస్టీ బి. బిక్షమయ్య ప్రసంగించారు. పాఠశాల ను ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ – "ఈ తరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలని" ఆకాంక్షించారు. క్రీడలతో శారీరక ఆరోగ్యం, మానసిక స్థైర్యం పెరుగుతాయని, క్రీడలు పోటీతత్వాన్ని పెంపొందించేలా చేస్తాయని పేర్కొన్నారు.పాఠశాల నిర్వహకులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే, మంచి భవిష్యత్తు కోసం విద్యార్థులకు శ్రద్ధగా విద్యను అందించాలని, మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు సంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మెనూర్ గ్రామంలో మంజూరైనా రేషన్ స్లిప్పులు అందజేత



**మద్నూర్ / జూలై 30 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో మంజూరైనా నూతన రేషన్ స్లిప్పులు అందజేయడం జరిగిందని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారేల్లి గంగారాం తెలిపారు. బుధవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రేషన్ స్లిప్పులు మండల అధ్యక్షుడు దారస్వార్ సాయిలు ద్వారా అందజేయడం జరిగింది. నూతన రేషన్ స్లిప్పులు అందుకున్న కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కాంతారావు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యక ధన్యవాదములు తెలుపుతూ సంతోష వ్యక్త పర్చడం జరిగింది. మండల అధ్యక్షుడు దారస్వార్ సాయిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదవారికి న్యాయం జరిగిందని తెలిపారు. గత 10 సంవత్సరాల పాలనలో ఒక్కరికి కూడా నూతన రేషన్ కార్డులు మంజూరు చేయలేరాని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చి అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు లబ్ధిచేకూర్చుడం జరిగిందని తెలిపారు. నూతన రేషన్ కార్డులు మంజూరు తో పాటు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ నైతిక సిద్ధాంతానికి నిదర్శనం అనీ తెలిపారు. ఎమ్మెల్యే కాంతారావు మెనూర్ గ్రామ అభివృద్ధి కొరకు నూతన సీసీ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసి నూతన సీసీ రోడ్లు కల్పించి గ్రామ ప్రజలకు సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామ ప్రజల యొక్క ఆశీర్వాదం తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవడం ఖాయం అనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో మద్నూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరాస్ వార్ సాయిలు , మిర్జాపూర్ హనుమాన్ మందిర్ చైర్మన్ రామ్ పటేల్ , సీనియర్ నాయకులు హన్మండ్లు స్వామి, విట్టల్ గురూజీ , సూసైటీ మాజీ చైర్మన్ కొండ గంగాధర్, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్నాల్ రమేష్ , గ్రామ నాయకులు గంగారాం , సురేష్ జుబ్రే , రైస్ ఖాన్, సాయి బాబా , అశోక్ పటేల్ , అవినాష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎనబురా గ్రామంలో రేషన్ స్లిప్పులు పంపిణి



**మద్నూర్ / జూలై 30 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

డోంగ్లీ మండలం ఎనబురా గ్రామంలో మంజూరైనా రేషన్ స్లిప్పులు లబ్దిదారులకు పంపిణి చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు యునుస్ పటేల్ తెలిపారు. బుధవారం రోజున గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామానికి మంజూరైనా నూతన రేషన్ స్లిప్పులు అందజేయడం జరిగింది. నూతన రేషన్ కార్డులు మంజూరైనా కుటుంబ సభ్యులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఎన్నో ఏండ్ల నుండి నూతన రేషన్ కార్డులకు కాంగ్రెస్ ప్రభుత్వం లో బలం వచ్చిందని తెలిపారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నూతన రేషన్, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం తో లబ్దిదారుల కుటుంబ సభ్యులలో పండుగ వాతావరణం ఏర్పడింది. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు ద్వారా డోంగ్లీ మండల అభివృద్ధి కొరకు వారి యొక్క సహకారం తో మండలంలోని అన్ని గ్రామాలకు సదుపాయాలు సౌకర్యాలు కల్పించి గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్వారా సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ యునుస్ పటేల్, అఫ్సర్ పటేల్, షబ్బీర్ పటేల్, నాగేష్ పటేల్, శివాజీ పటేల్, శశాంక్ పటేల్, బాలు పటేల్, చాంద్ పటేల్ (ఇలేగావ్ ) గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించిన సలాం



**మద్నూర్ / జూలై 30 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ మండల కెంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం పర్షిలించడం జరిగిందని ప్రిన్సిపాల్ పాండురంగ్ తెలిపారు. బుధవారం రోజున జిల్లా నోడల్ అధికారి జూనియర్ కళాశాలలోని ఆయా తరగతి గదులకు వెళ్లి విద్యార్థులకు అందుతున్న విద్యా గురించి తెలుసుకున్నారు. లెక్చరర్లు చెప్పే పాఠ్య పుస్తక జ్ఞానాన్ని ఇష్టం, శ్రద్ధ, క్రమ శిక్షణతో ఆస్వాదించాలని కోరారు. పాఠాలు అర్థం కాకుంటే లెక్చరర్లు మరోలా సారి పాఠాలు చెప్పడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. మంచిగా చదివి అత్యధిక మార్కులు సాధించి పేరు ప్రాక్యతాను సాధించాలని కోరారు. నోడల్ అధికారి షేక్ సలాం స్వయంగా విద్యార్థులు ఇప్పటి వరకు గ్రహించిన జ్ఞానం గురించి బోర్డ్ వద్దా సంబంధిత సబ్జెక్టు విషయాలు వివరించాలని తెలిపారు. జిల్లా అధికారి తో పాటు ప్రిన్సిపాల్ పాండురంగ్, లెక్చరర్లు గంగాధర్, సంపత్, విశ్వజిత్, ధనంజయ్, ఖయ్యుమ్, మల్లేష్, నాగరాజ్, సంజయ్, రాజ్

# ఆగ్రో రైతు సేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 30/అక్షరం న్యూస్ :-** మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాసరావు కేసముద్రం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధనసరి,సెల్ పాయింట్ ధనసరి మరియు ఆగ్రో రైతు సేవ కేంద్రం ధనసరి సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆ సెంటర్లలో ఉన్న యూరియా నిలువలు,స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు, గోదాం బ్యాలెన్స్,పి ఓ ఎస్ మిషిన్ మరియు,స్టాక్ బోర్డు బాలన్స్ లను తనిఖీ చేయడం జరిగింది.

వారు మాట్లాడుతూ ప్రతి సెల్ పాయింట్ ఇంచార్జ్ పైన తెలిపినటువంటి అన్ని రిజిస్టర్లు మరియు గోడౌన్ బ్యాలెన్స్ ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని వారు సూచించారు.రైతులకు పిఓఎస్ మిషన్ మరియు ఆధార్ కార్డు ద్వారా మాత్రమే యూరియా మరియు ఇతర ఎరువులను సప్లై చేయాలని వారు సూచించారు.ప్రతి రైతు విధిగా ఆధార్ కార్డు మరియు పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ తీసుకువెళ్లి ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మరియు ఆగ్రో రైతు సేవ కేంద్రాలు మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా యూరియా మరియు ఇతర ఎరువులను పొందాలని అదేవిధంగా ప్రైవేటు వ్యాపారుల వద్ద యూరియా అందుబాటులో ఉన్నందున రైతులు ఎవరు అధైర్య పడకుండా పంటకు కావలసిన మోతాదులో మాత్రమే యూరియాను వాడాలని అదేవిధంగా నానో యూరియాను రైతులు అలవాటు చేసుకుని పంటలలో పైపాటుగా పిచికారి చేసుకొని మంచి దిగుబడులు పొందాలని వారు సూచించారు.డీలర్లు ఎవరైనా యూరియాను కృత్రిమ కొరత సృష్టించిన అధిక ధరలకు విక్రయించిన నిత్యావసర వస్తువుల చట్టం 1955 మరియు ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.అనంతరం ధనసరి శివారులో ఉన్నటువంటి పత్తి మరియు వరి పంట క్షేత్రాలను పరిశీలించి ప్రస్తుతము పత్తిలో మొక్కజొన్నలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున రైతు సోదరులు కలుపు నివారణ చర్యలు చేపడుతూ పై పాటుగా రసం పీల్చే పురుగుల మందులను పిచికారి చేసి పత్తి మొక్కజొన్న మరియు వరి పంటలలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో గోపాల మల్లారెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి కేసముద్రం డి రాజేందర్,ఆగ్రో రైతు సేవ కేంద్రం ధనసరి నిర్వాహకులు డి రాజు రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ పరిసరాల పరిశుభ్రతకు కట్టుబడి ఉంటాం -విద్యార్థుల ప్రతిజ్ఞ







**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 30 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

పర్యావరణ పరిరక్షణ , పరిసరాల పరిశుభ్రత ధ్యేయంగా నిర్వహిస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతానికి తమ పూర్తి సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయడంతో పాటు 100 ఆకారంలో నిలిచి ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచారు సప్తగిరి కాలనీలోని జ్యోతిభా పూలే బి సి బాలుర పాటశాల విద్యార్థులు. బుధవారం వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది ఈ పాటశాల ను సందర్శించి వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా విద్యార్థులు వరుసలో నిలిచి వినూత్నంగా 100 ఆకారాన్ని ప్రదర్శించారు. కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అశోక్ నగర్ , గాంధీ నగర్ లలో మురుగు నీటి కాలువల్లో పూడిక తొలగించారు . సెవెన్ ఎల్ ఇ పి కాలనీ రైల్వే లైన్ , ఇందిరా నగర్ రోడ్డులో పిచ్చి చెట్లు తొలగించారు. మాతంగి కాలనీలో మొక్కలు నాటారు . వివిధ చోట్ల మంచి నీటి స్వచ్చత పరీక్షలు నిర్వహించారు. శిధిలభవనాలు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారు. ఆస్తి పన్ను సరి చేయడానికి క్షేత్ర స్థాయిలో తిరుగుతూ భవనాల ప్రస్తుత కొలతలు నమోదు చేశారు . ఈ కార్యక్రమాలను నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షించగా . ఆర్ ఐ శంకర్ రావు , సానిటరీ ఇన్స్పెక్టర్లు కిరణ్ , నాగ భూషణం , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా సి ఓ శ్వేత , వార్డు అధికారులు , సానిటరీ జవాన్లు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .

# లిగందరగోళంలో 65 వేల మంది అంగన్వాడీ సెంటర్లు టీచర్లు, ఆయాలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** రాష్ట్రంలో ఉన్న దాదాపు 65,000 మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాల పరిస్థితి దయనీయంగా ఉందని లితెలంగాణ అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షురాలు మేకల సాయిశ్వరి అన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లను, ఆయాలను 65 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి రిట్కైర్మెంట్ చేసిన తరువాత వారికి టీచర్కు రూ. 2,00,000, ఆయాలకు రూ. 1,00,000లు వారికి చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. అదే విధంగా అంగన్వాడీ టీచర్లకు సర్వీసును బట్టి సూపర్వైజర్ పోస్టులలో నియమించాలని, కనీస పెన్షన్ రూ. 5,000లు చెల్లించకుండా గత 50 సంవత్సరాలుగా గౌరవ వేతనం పొందుతుండగా ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 18,000లు వేతనం చెల్లించాలని, సెంటర్ అద్దెలు, గ్యాస్, ఆరోగ్య లక్ష్మి బిల్లులు ప్రతినెలా చెల్లించాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో 1000 పాఠశాలను ప్రీ ప్రైమరీ స్కూల్స్ నిర్వహించాలని రూ. 33కోట్లు కేటాయించడం అదే విధంగా నాలుగేళ్ళు నిండిన చిన్నారులను మాత్రమే ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేర్చుకోవాలి అనే నిబంధనలు అంగన్వాడీ కేంద్రాలకు మరియు నూతన విద్యా విధానం మధ్య తేడాలు స్పష్టమైన సమాచారం లేక అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఆందోళన చెందుతున్నారన్నారు. అంగన్వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్స్గా మారుస్తే టీచర్లను, ఆయాలను మొదటి ప్రాముఖ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఐసిడిఎస్లో ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. 50 సంవత్సరాల నుండి నిర్వహించబడుతున్న అంగన్వాడీ కేంద్రాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ వీరికి పోటీగా తాత్కాలిక పద్దతిలో ఒక టీచర్, ఒక ఆయాను నియమించడానికి బదులుగా అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు వేతనాలు పెంచి అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలని లేని యడల రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, భవిష్యత్ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సాయిశ్వరి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# రోడ్లపై ఉన్న ఆవుల పట్ల యజమానులు బాధ్యత వహించాలి

**- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



**పెద్దపల్లి టౌన్ జూలై 30 అక్షరం న్యూస్**

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారి ఆదేశాలతో బుధవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో రాత్రి పగలు అని తేడా లేకుండా ఆవులు రోడ్లపై సంచరిస్తూ వాహనల రాకపోకలకు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వాహనదారులు ప్రమాదలకు గురువుతున్నారని అలాగే ఆవులు కూడా రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరుగుతుందని ఆవుల యజమానులు వాటిని ఇండ్లలోకి తీసుకవేళ్ళాలని లేని యెడల రెండు రోజుల్లో పశువైద్య అధికారులు మరియు పోలీస్ అధికారుల సమన్వయంతో మున్సిపల్ సిబ్బంది చేత గోశాలలకు తరలించడం జరుగుతుంది అని అలాగే గోవుల కోసం వచ్చిన వారికి భారీ జరిమానాలు విధిస్తామని అన్నారు.

# బొగ్గు గనులు మూసేసిన ప్రాంతాల్లో అక్కడి ప్రజల జీవనోపాధికి ఏం చర్యలు చేపడుతున్నారు..?

**జస్ట్ ట్రాన్సిషన్ పనితీరును మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలేంటి?**

**పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల వివరాలు తెలపండి..?**

**జాతీయ ఆహార భద్రతా చట్టం అమలు తీరు, రేషన్ కార్డుల జారీ పురోగతి చెప్పండి..?**

**లోక్ సభలో మూడు ప్రశ్నలు అడిగిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లిఖితపూర్వక సమాధానాలిచ్చిన కేంద్ర మంత్రులు**



**ఢిల్లీ / 30 జూలై/ అక్షరం న్యూస్ :**

బొగ్గు గనులు మూసేసిన ప్రాంతాల్లో అక్కడ నివసిస్తున్న ప్రజల జీవనోపాధికి ఏం చర్యలు చేపడుతున్నారు..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం.. మూడు ప్రశ్నలు అడిగారు. బొగ్గు గనులకు సంబంధించి జస్ట్ ట్రాన్సిషన్ పనితీరును మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలు, మరో రెండు ప్రశ్నల్లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల వివరాలు, జాతీయ ఆహార భద్రతా చట్టం అమలు తీరు, రేషన్ కార్డుల జారీ వివరాలు కోరారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి జి. కిషన్ రెడ్డి, విద్యుత్, కొత్త పునరుత్పాదక ఇంధనం శాఖల సహాయ మంత్రి శ్రీపాద్ యశో నాయక్, కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖల సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బాంభణియా లు లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చారు. ఈ ఏడాది జనవరి 31న జారీ చేసిన మైనింగ్ ప్లాన్ మరియు గనుల మూసివేత మార్గదర్శకాల ప్రకారం.. ప్రభావిత కుటుంబాల కోసం పునరావాసం చర్యలు చేపడుతున్నామని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. కార్మికులు, సంఘాలు మరియు పర్యావరణం పై ప్రతికూల ప్రభావాలు తగ్గించే ట్రాన్సిషన్ విధానాన్ని సమర్థంగా నిర్వహిస్తున్నామన్నారు. నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, వృత్తి శిక్షణల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ముందుకెళ్తున్నట్లు చెప్పారు. గనుల పర్యాటక ప్రదేశాల వృద్ధి, సౌర ప్రాజెక్టుల స్థాపన, ఖాళీ గనుల్లో చేపల పెంపకం, కోల్ – నీర్ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల వివరాలను.. కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద్ యశో నాయక్ తెలుపుతూ... పునరుత్పాదక ఇంధన అమలు సంస్థలు ( ఆర్ఈ ఐఏఎస్ ) జారీ చేసిన టెండర్లకు సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ( ఎస్ఈసీఐ ), ఎన్టిపిసి తదితర సంస్థలతో కలుపుకుని..ఈ ఏడాది జూన్ 30వ తేదీ నాటికి 43,922 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యం కలిగి ఉన్నట్లు చెప్పారు. విద్యుత్ అమ్మకపు ఒప్పందా ( పిఎస్ఏఎస్ )లను కేంద్రం వేగవంతం చేసిందని, సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు వెడ్డింగ్ మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు.

# పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడి కేంద్రాలలో నమోదు అయ్యేలా చూడాలి -ప్రతి గర్భిణి, బాలింతలకు పౌష్టిక ఆహారం అందేలా చర్యలు పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలు చేయాలి -సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై-30 అక్షరం న్యూస్**

జిల్లాలో 5 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలోని 5 సంవత్సరాల లోపు పిల్లలందరి ఎత్తు, బరువు రెగ్యులర్ గా చెక్ చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పిల్లలను కూడా తప్పనిసరిగా చెక్ చేసి సామ్ (బరువు తక్కువ), మామ్ (ఎత్తు తక్కువ) పిల్లలను గుర్తించాలని అన్నారు. ప్రతి నెలా ప్రైవేట్ పాఠశాలలో చదివే పిల్లల ఎదుగుదల మానిటరింగ్ కోసం షెడ్యూల్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోషక లోపం ఉన్న పిల్లలకు తప్పనిసరిగా బాలామృతం ప్లస్ సరఫరా చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీల నమోదు 100% ఉండాలని, మంథని సెక్టార్ లో 66 గర్భిణుల రిజిస్ట్రేషన్ జరిగితే, సుల్తానాబాద్ , గర్రెపల్లి వంటి సెక్టార్ లలో 170 పైగా జరుగుతున్నాయని , లోపాలను గుర్తించి పూర్తి స్థాయిలో ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడీ కేంద్రంలో నమోదయ్యేలా చూడాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో పని చేయాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ జరిగిన ప్రతి గర్భిణీ మహిళ తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో రిజిస్టర్ కావాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణిగా ఉన్నప్పుడు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తీసుకుంటే పిల్లల ఎదుగుదల బాగుంటుందని ప్రచారం చేయాలని అన్నారు. గర్భిణీ మహిళల రిజిస్ట్రేషన్ తో పాటు ప్రతి నెలా 21 రోజులు అంగన్వాడీ కేంద్రానికి తప్పనిసరిగా వచ్చేలా ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రానికి తక్కువగా వచ్చే గర్భిణులను ట్రాక్ చేయాలని, ప్రతి గర్భిణీ మహిళకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల అటెండెన్స్ తక్కువగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణీ మహిళలు, బాలింతలు,5 సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించడం కోసమే అంగన్వాడీ వ్యవస్థ ఏర్పాటు చేశామని, పిల్లలు అంగన్వాడీ కేంద్రానికి రాకపోతే వారి పోషణ సరిగ్గా ఎలా ఉంటుందని కలెక్టర్ ప్రశ్నించారు. అంగన్వాడీ కేంద్రంలో నమోదైన పిల్లల హాజరు వివరాలను రెగ్యులర్ గా సిడిపిఓ, సూపర్ వైజర్లు రివ్యూ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అంగన్వాడి సెంటర్ లో అవసరమైన పౌష్టికాహారం నిల్వలు, త్రాగు నీటి సరఫరా చెక్ చేసుకోవాలని అన్నారు. సూపర్ వైజర్లు ప్రతి రోజూ రెండు అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటించడం యొక్క ప్రాముఖ్యత గురించి సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ హుస్నాబాద్ పట్టణ నూతన కమిటీ నియామకం..

**హుస్నాబాద్/సిద్దిపేట జులై 30(అక్షరం న్యూస్)**



బీజేపీ హుస్నాబాద్ పట్టణ నూతన కమిటీని పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు బుధవారం నియమించారు.నూతన కార్యవర్గాన్ని ప్రకటిస్తూ పదవులు పోందిన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.బీజేపీ హుస్నాబాద్ పట్టణ నూతన కమిటీ ఉపాధ్యక్షులు వెల్పుల నాగార్జున్, బొడిగే వెంకటేష్, కాదాసు దీపికా,ప్రధాన కార్యదర్శులు - గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ.కార్యదర్శులు - వడ్డెపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్, బొప్పిశెట్టి సాయిరామ్.కోశాధికారి -బుర్ర రాజు,సభ్యులు నంగునూరి బాలయ్య, ఒగ్గోజు రాంనారాయణ ,ఎగ్గోజు విజయ్ కుమార్, మొగిలి రమేష్, దాసారి బాలకృష్ణ, గార్లపాటి ప్రమోద్, పింగిలి రాంరెడ్డి, కోట రవీందర్, ఎర్రవెల్లి సాగర్, చీకట్ల మహేష్, మంద సది, బీసా శ్రీకాంత్, బోయిని లక్ష్మణ్, ఓం ప్రకాష్ చారీ, కోండపర్తి ప్రసాద్, గోనేల మహేష్, సావుల అక్షయ్, పాలడుగుల రమేష్, ఆకుల శ్రీనివాస్, పెంబర్తి చిరంజీవి, ఖాతా మహేష్, పెందోట సంతోష్, బొజ్జ శ్రీకాంత్, వెల్దండి చందన, ముద్రకోళ సరిత, బింగి సతీష్, దాసరి లక్ష్మీ నారాయణ, కర్నాల వెంకన్న, చిలుపూరి రాజేష్, బొద్దుల శంకర్, బత్తుల ప్రశాంత్, కోంగ శ్రీధర్ నూతన కమిటీలో 9 మంది పదాధికారులు, 31 మంది కార్యవర్గ సభ్యులతో కమిటీని నియమించారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పని చేసి, భారతీయ జనతా పార్టీ జెండా మునిసిపల్ కార్యాలయంపై ఎగరవేయాలని పిలుపునిచ్చారు. వీరి నియమాకం తక్షణమే అమలులోకి వస్తుందని శంకర్ బాబు తెలిపారు.

## పోగొట్టుకున్నమొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగింత

**హుస్నాబాద్/సిద్దిపేట జులై 30(అక్షరం న్యూస్)**





పోగొట్టుకున్న13మొబైల్ ఫోన్లు బాధితులకు సీఈఐఆర్ టెక్నాలజీతో రికవరీ చేసి బుధవారం హుస్నాబాద్ ఏసిపి కార్యాలయంలో హుస్నాబాద్ ఏసిపి సదానందం సంబంధిత బాధితులకు మొబైల్ ఫోన్ లను అందజేశారు.అనంతరం హుస్నాబాద్ ఏసిపి సదానందం, మాట్లాడుతూ సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)లో డాటా నమోదు చేయాలి ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది.ఫోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో, మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు.పడిపోయిన దొంగలించబడిన ఫోన్లు దొరికిన సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేశారు.పోయిన ఫోన్లు మళ్లీ దొరకదు అనుకున్నాము, కానీ పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి ఫోన్లు రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసి హుస్నాబాద్ డివిజన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, మరియు డివిజన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ శాఖ స్థలం కేటాయిస్తే సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తాము

**- ఇటీవలే తాసిల్దారుకి వినతి పత్రం అందజేత - రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించటమే లక్ష్యం - విద్యుత్ శాఖ ఏడి .**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /బూర్గంపాడు మండలం/ నాగినేని ప్రోలు రెడ్డిపాలెం.అక్షరం న్యూస్/ జూలై 30:**

నాగినేని ప్రోలు రెడ్డిపాలెం రెవిన్యూ గ్రామాల పరిధిలోని రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలంటే రెవెన్యూ శాఖ ప్రభుత్వ స్థలం అందిస్తే సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని విద్యుత్ శాఖ ఏడి అన్నారు. నాగినేని ప్రోలు రెడ్డిపాలెం రెవెన్యూ గ్రామాల పరిధిలో అయిన రెడ్డిపాలెం, ముసలిమడుగు, రామాపురం ప్రాంతాలలో ఉన్న పంట పొలాల రైతులతో సారపాక ఏ ఈ తో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించారు. రైతులు పడే ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ ఇద్దరం లేకుండా అందించేందుకు సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ సబ్ స్టేషన్ వలన కృష్ణసాగర్, బత్తుల నగర్ గ్రామాలకు కూడా విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. తాసిల్దార్ కు ఇటీవల స్థానిక ఏఈ వినతిపత్రం అందించారు. ప్రభుత్వ స్థలం చూపించిన వెంటనే సబ్స్టేషన్ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ ప్రసాద్, రైతులు, పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులు

**- కేసముద్రం మండల నాయకులు,వ్యాపారస్థులు**

**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 30/అక్షరం న్యూస్ :-**



కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రం కు చెందిన బిఆర్ఎస్ జిల్లానాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్ -సుహాసిని దంపతుల కుమార్తె దివ్య- ప్రసాద్ ల వివాహ వేడుకలు బుధవారం నాడు హైదరాబాద్ లోని నైనా కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగాయి.ఈ వేడుకల కు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ మహోత్సవానికి మర్రి రంగారావు,చల్లా లింగారెడ్డి,చల్లా శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్,రావుల జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి,మాజీ ఎంపీపీ వోలం చంద్ర మోహన్,రావుల రవిచందర్ రెడ్డి,వేం రాం చంద్రారెడ్డి,దామారకొండ ప్రవీణ్,చిలువేరు సమ్మయ్య గౌడ్,నజీర్ అహ్మద్ కఘుటం శ్రీను,హారిష్ నాయక్,సట్ల వెంకన్న,వీరు నాయక్, భానోత్ వెంకన్న,బిర్రు వెంకన్న,కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఘనపారపు రమేష్, కమటం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**మద్నూర్ /జూలై 30 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ మండల కెంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించడం జరిగింది. బుధవారం రోజున కలెక్టర్ ఆసుపత్రిలో వైద్యం నిర్వహించుకుంటున్న పేషంట్లతో వారి యొక్క ఆరోగ్య క్షేమాలు ప్రభుత్వ ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవాలా గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యులు కూడా సమయ పాలన పాటించి సీజనల్ వ్యాధులు ప్రభాలించకుండా గ్రామ స్థాయిలలో ప్రజలకు అవగాహన కల్పించలాని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యులందరు అందుబాటులో ఉండి రోగస్థులకు మెరుగైన వైద్య సేవాలు అందించాలని కోరారు. ఆసుపత్రి పరిసరాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. మద్నూర్ మండలం రాష్ట్ర సరిహద్దు హండే కేలుర్ గ్రామంలో నిర్మాణ దశలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇంటిని పర్శిలించారు. లబ్దిదారులతో ఇంటి నిర్మాణ పనులు ఏ విధంగా నడుస్తున్నాయి అడిగి తెలుసుకున్నారు. నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ఆవరణలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మొక్కను నాటి నీరు పోయడం జరిగింది. ఇంటి యజమానికి మొక్క సంరక్షణ బాధ్యత అప్పగించారు. పెట్టిన మొక్క పెరిగే వరకు సంరక్షించాలని కోరారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టూ పరిసరాలలో మొక్కలు, పూల మొక్కలు నాటి ఇంటి అవరాన్ని ఆహ్లాధాకరంగా ఏర్పడే విధంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. కలెక్టర్ తో పాటు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, తహసీల్దార్ ముజిబ్, గిర్థవార్ శంకర్, ఎంపీడీఓ రాణి, తదితరులు ఉన్నారు.

## సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో కలెక్టర్ మధ్యాహ్న భోజనం



**మద్నూర్ /జూలై 30 (అక్షరం న్యూస్- కామారెడ్డి)**

మద్నూర్ మండలం పెద్ద ఎక్లరా గేటు వద్దా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం రోజున గురుకుల విద్యాలయంలో విద్యార్థినియులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం తరువాత విద్యార్థినియులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠాలను క్రమ శిక్షణతో వినాలని కోరారు. చదువుపై ఆసక్తి చూపి మంచి మార్కులు సాధించాలని కోరారు. పోటీతత్వ లక్షణాలు ఏర్పార్చుకొని భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించి స్థిరడాలని కోరారు. గురుకులం విద్యాలయం లో ఉన్నటువంటి విద్యార్థిన్నిలకు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినియులు చెప్పిన సమస్యలను తక్షణమే 2 లక్షల నిధులు మంజూరు చేసి వారి యొక్క సమస్యలను పరిష్కరించాలని మండల అధికారులకు సూచించడం జరిగింది. ముఖ్యంగా హాస్టల్ విద్యార్థులకు నీటి సమస్య ఉండటంతో వెంటనే (2 లక్షలు ప్రకటించారు) ఒకటి బోర్ వెల్ కొరకు లక్ష రూపాయలు మంజూరు చేశారు. అనంతరం హాస్టల్ గేట్ వద్ద సెక్యూరిటీ గార్డు కాపల ఉండటానికి ఒక లక్ష రూపాయలు వెంటనే మంజూరు చేశారు . అదే విధంగా మెస్ వద్ద కు వెళ్ళడానికి విద్యార్థులకు సౌకర్యం గా ఉండటానికి నాలుగు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. హాస్టల్ సందర్శన సందర్భంగా జిల్లా కలెక్టర్ గారి దృష్టికి హాస్టల్ అధికారులు, విద్యార్థులు సమస్యలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే వాటి పరిష్కరిస్తూ నిధులు మంజూరు చేయగానే విద్యార్థులు, అధికారులు సంతోషం వ్యక్తం చేస్తూ కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

వన మహోత్సవం లో భాగంగా హాస్టల్ లో అటవీ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ గారు మొక్కలను నాటారు. కలెక్టర్ గారి వెంట బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి , డిపీఓ, డి యాల్పి ఓ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి, మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్, ఎంపిడిఓ రాణి, ఎంపీవో నర్సయ్య, గిర్దవార్ ఏం శంకర్, గురుకుల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై 30(అక్షరం న్యూస్)**



అనారోగ్య కారణాలు, ఇల్లు లేకుండా, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేద ఒంటరి మహిళలకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థిక సహాయం అందజేసి భరోసానిచ్చారు. బుధవారంముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన తస్లీమా అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లలను పోషించడం ఇబ్బందిగా ఉందని, తంగళ్ళపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన అనంతలక్ష్మి అనే మహిళ కంటి సమస్యలతో బాధ పడుతూ, పిల్లల పోషణ, తదితర ఇబ్బందులు ఉన్నాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను కలిసి తమకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మానవతా హృదయంతో స్పందించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన తస్లీమా కు రు. 20 వేల రూపాయలు, ఇల్లంతకుంట మండలం చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన అనంతలక్ష్మి కి రు 10 వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ధరలు పెరిగాయ్.



హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 95130 దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87200 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 71350 దగ్గర ట్రేడ్ అయింది.
పసిడి ప్రియులకు ఊరటనిచ్చేలా గత కొంతకాలం నుంచి బంగారం ధరలు తగ్గతూ వచ్చాయి. నెల క్రితం లక్ష రూపాయల దగ్గర ట్రేడ్ అయిన స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర ఏకంగా 93 వేలకు పడిపోయింది. 22 క్యారెట్ల బంగారం 90 దిగువన ట్రేడ్ అవుతోంది. దీంతో శుభకార్యాలకు బంగారం కొనాలనుకున్న వారు షాపులకు ఎగబడ్డారు. మరికొంతమంది మాత్రం బంగారం ఇంకా కొంచెం తగ్గితే తీసుకుందామని అనుకున్నారు. అయితే, ఇప్పుడు బంగారం కొనాలనుకునే వారికి నిజంగా ఇది షాకింగ్ విషయమే.. బంగారం ధరలు పెరిగాయి. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది.
హైదరాబాద్‌లో బంగారం ధరలు .. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం.. హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 95130 దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87200 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 71350 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, ఈ రోజు 18,22,24 క్యారెట్ల బంగారంపై 10 రూపాయలు పెరిగింది. 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర ఈ రోజు 95140 దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87210 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 71360 దగ్గర ట్రేడ్ అవుతోంది.
వెండి ధరలు ఇలా.. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం.. హైదరాబాద్ నగరంలో వెండి ధరలు ప్రతీ నిత్యం తగ్గుతూ వెళుతున్నాయి. బంగారం ధరలతో సంబంధం లేకుండా వెండి ధరలు స్థిరంగా తగ్గుతున్నాయి. నిన్న 100 గ్రాముల వెండి ధర 10800 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,08000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 100 గ్రాములపై 10 రూపాయలు, కేజీపై 100 రూపాయలు తగ్గింది. ఈ రోజు 100 గ్రాముల వెండి ధర 10790 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ బంగారం ధర 1,07,900 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# బిజినెస్

## మంచి క్రెడిట్ స్కోరు ఉంటే బోలేడు ప్రయోజనాలు..లోన్లతోపాటు జాబ్స్ కూడా..

మీరు లోన్ కోసం అప్లై చేసే క్రమంలో క్రెడిట్ స్కోర్ చాలా కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఒక్క లోన్ మాత్రమే కాదు, మంచి క్రెడిట్ స్కోర్ వల్ల అనేక లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.
పలువురు ఉద్యోగులు లేదా వ్యాపారస్థులు లోన్స్ తీసుకుని సమయానికి చెల్లించడంలో విఫలమవుతుంటారు. దీంతో వారి క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుంది. కానీ మంచి క్రెడిట్ స్కోర్ ఉండటం వల్ల అనేక లాభాలు ఉన్నాయని ఆర్థిక నిపుణులు చెబ్నుతున్నారు. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.
1. తక్కువ వడ్డీ రేట్లకు లోన్స్.. మీ క్రెడిట్ స్కోరు ఎక్కువగా ఉంటే, బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (%చీదీఖీజం%) మీకు తక్కువ వడ్డీ రేట్లకు లోన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంటాయి. ఈ క్రమంలో ఒక వ్యక్తి 776 స్కోరుతో ఉన్నప్పుడు, ప్రైవేట్ బ్యాంక్ 25 బేసిస్ పాయింట్ల తగ్గింపు ఇచ్చి, 8.65% వడ్డీ రేటుతో హోమ్ లోన్ ఇస్తుంది.
2. ప్రీమియం క్రెడిట్ కార్డులు, అధిక క్రెడిట్ లిమిట్లు.. మీ క్రెడిట్ స్కోరు 750 పైగా ఉంటే, మీరు ప్రీమియం క్రెడిట్ కార్డులు పొందే అవకాశం ఉంటుంది. ఈ కార్డుల ద్వారా అధిక రివార్డులు, క్యాష్‌బ్యాక్‌లను తక్కువ వడ్డీ రేట్లకు పొందవచ్చు. అలాగే, బ్యాంకులు మీకు అధిక క్రెడిట్ లిమిట్లను మంజూరు చేస్తాయి. అది మీ ఆర్థిక స్వతంత్రతను పెంచుతుంది.
3. ఇన్సూరెన్స్ ప్రీమియమ్‌లలో తగ్గింపు..ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా మీ క్రెడిట్ స్కోరును పరిశీలిస్తాయి. మంచి క్రెడిట్ స్కోరు ఉన్నవారికి తక్కువ ప్రీమియమ్‌లను అందిస్తాయి. ఉదాహరణకు, ఒక వ్యక్తి 800 స్కోరుతో ఉన్నప్పుడు, అతను తన కార్ ఇన్సూరెన్స్ ప్రీమియమ్‌పై 15% తగ్గింపు పొందుతాడు. ఆ క్రమంలో వార్షికంగా రూ.5,000 వరకు ఆదా చేసుకోవచ్చు.
4. ఉద్యోగ అవకాశాల్లో..అన్ని రంగాల్లో కాకపోయినా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లో ఉద్యోగాల కోసం అప్లై చేసిన తర్వాత, ఎంపిక చేసే క్రమంలో మీ క్రెడిట్ స్కోరు తప్పకుండా పరిశీలిస్తారు. ఉదాహరణకు ఒక వ్యక్తికి 800పైగా క్రెడిట్ స్కోర్ ఉన్నప్పుడు, అతనికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో జాబ్స్ విషయంలో కూడా క్రెడిట్ స్కోర్ కీలకంగా మారుతుందని గుర్తుంచుకోవాలి.
5. నిర్వహణలో సౌలభ్యం..మంచి క్రెడిట్ స్కోరు ఉన్నప్పుడు, మీరు మీ ఆర్థిక వ్యవహారాలను సులభంగా నిర్వహించుకుంటారు. మీరు తక్కువ వడ్డీ రేట్లతో లోన్‌లను పొందుతారు. ప్రీమియం క్రెడిట్ కార్డులతోపాటు ఇన్సూరెన్స్ ప్రీమియమ్‌లలో తగ్గింపు లభిస్తుంది. ఇది మీ ఆర్థిక భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.




# ఆరోగ్యం- మహాభాగ్యం

## చల్దులారగిద్దాం!

ఒకప్పుడు మన పెద్దలు అల్పాహారానికి బదులు చల్దినే తినేవాళ్లు. శ్రీకృష్ణుడు గోపబాలురతో కలిసి చలువ అన్నం, ఇతర పదార్థాలను తినే ఘట్టం 'చల్దులారగించుట' పేరిట పాఠ్యపుస్తకాల్లో చేరింది. నిన్నటి అన్నాన్ని పెరుగు తదితర పదార్థాలతో కలిపి తినేందుకు సిద్ధం చేస్తే దాన్నే చల్ది అన్నం, చద్ది అన్నం అంటాం. మన దగ్గరే కాదు, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఒడిశా ప్రాంతాల్లోనూ దీన్ని చేసుకుంటారు. అయితే చేసే విధానాల్లో కొద్ది కొద్ది తేడాలున్నాయి. ఎలా చేసినా సరే, శరీరాన్ని చల్లబరిచి, సత్తువనిచ్చే చల్ది అన్నం వేసవిలో అమిత ఆరోగ్య ప్రదాయినిగా పని చేస్తుంది. ప్రొబయాటిక్ లక్షణాలూ పుష్కలంగా ఉన్న ఈ తరహా అన్నాలు ఇప్పుడు కార్పొరేట్ డైట్‌లోనూ భాగమైపోయాయి. మరి మండుటెండల్లో మల్లెపువ్వులా చల్లగా ఉండేందుకు మనమూ ఈ అన్నాలను చేసుకుని తిందామా!

1 చద్దన్నం

తెలుగు రాష్ట్రాల్లో చద్దన్నం లేదా గంజి అన్నంగా పిలిచే ఇది అచ్చమైన ప్రొ బయాటిక్ ఆహారం. కడుపులో ఉండే మంచి బ్యాక్టీరియాకు మేలు చేయడమే కాకుండా, శరీరానికి చలవ చేసే స్వభావం కలిగి ఉంటుంది. ఎప్పుడు తిన్నా బలవర్ధకమే అయిన ఈ ఆహారం ఎండకాలం పొద్దునపూట తినడం మరింత శ్రేయస్కరం.
ఎలా చేయాలి?..రాత్రి మిగిలిన అన్నం ఒక గిన్నెలో (మట్టిముంత అయితే మరీ మంచిది) తీసుకుని గడ్డలు లేకుండా మెత్తగా కలపాలి. తర్వాత ఓ మోస్తరు గిన్నె అన్నానికి ఒక పెద్ద గ్లాసుడు నీళ్లను తీసుకుని అందులో పోయాలి. కొందరు ఇక్కడ వేడినీటిని పోస్తారు. ఏదైనా ఫర్వాలేదు. అంతే మోతాదులో అంటే దాదాపు అన్నం మునిగేలా కాచిన పాలు పోయాలి. ఇవి కాస్త గోరువెచ్చగా అనిపించినప్పుడు ఓ స్పూను పెరుగును వేసి కలియబెట్టాలి. కాస్త పెద్ద ముక్కలుగా తరుక్కున్న ఉల్లిపాయలు, కడిగిన పచ్చిమిరపకాయలు కూడా అందులో వేసి మూతబెట్టాలి. తెల్లవారాక అన్నాన్ని బాగా కలిపి, కాస్త ఉప్పు జోడించి, ఏదైనా ఊరగాయ నంచుకుని తింటే ఆహా%ఔ% అమృతం అనిపించేలాంటి రుచి వస్తుంది.

2 తరవాణి.. తెలుగు రాష్ట్రాల్లో మరో సుప్రసిద్ధ చల్ది అన్నం తరవాణి. ఇది ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో చేస్తారు. పకాలన్నం అని కూడా పిలుస్తారు. ఎండవేళ శరీరానికి చలవ చేయడమే కాదు, ఎంతో బలాన్నీ ఇస్తుంది. ఉగాది రోజు కుండలాంటి మట్టిగిన్నె లేదా కాస్త పెద్దముంత కొని శ్రీరామ నవమి రోజున తరవాణి తయారీ ప్రారంభిస్తారు. జూన్‌లో బాగా వానలు పడే వరకూ ఇది కొనసాగుతుంది. ఆ రోజు కుదరకపోతే మరో మంచిరోజు చూసుకుని, నీళ్లలో నానబెట్టి తుడిచి పెట్టుకున్న కుండకు పసుపురాసి బొట్టు పెట్టి మొదలుపెడతారు.







తయారీ విధానం.. ముందుగా ఒక గిన్నెడు గంజి ఒంపి పక్కకు పెట్టుకోవాలి. దాన్ని కుండలో పోసి, చల్లారిన అన్నం అందులో వేసుకొని మూత పెట్టుకోవాలి. ఈ కుండను గాలి తగిలే శుభ్రమైన ప్రదేశంలో ఉంచాలి. దీన్ని ఇలా మూడు రోజులపాటు వదిలేయాలి. అప్పుడు మూత తీసి చూస్తే పులిసిన ద్రవం ఉంటుంది అదే తరవాణి, అందులో ఉండే అన్నాన్ని తరవణ్ణం అని పిలుస్తారు. ఇందులో ప్రొ బయాటిక్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇలా మూడు రోజుల తర్వాత పై తేటను ఒంపుకుని అందులో కాస్త మజ్జిగ, ఉప్పు, దబ్బాకులు వేసి వేసవి పానీయంలా తాగుతారు. వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది ఇది. ఈ పులిసిన అనాన్ని ఉప్పు, పచ్చడి, ఉల్లిగడ్డలు, పచ్చిమిరపకాయల ఆదరువుతో అల్పాహారంగా తీసుకుంటారు. అయితే ఈ కుండలోని పదార్థం వాడుకున్నాక చివర్లో కొంత మిగుల్చుతారు. అందులోనే ఆ రోజు వంపిన గంజి, మిగిలిన అన్నం వేస్తారు. అలా వారం, పది రోజులపాటు కొనసాగిస్తారు. తర్వాతే కుండ ఖాళీ చేసి బియ్యప్పిండిలాంటి వాటితో శుభ్రం చేసి, మళ్లీ గంజి అన్నం వేయడం మొదలు పెడతారు. అయితే తొలిరోజు వేసిన అన్నం చివరిరోజు దాకా పాడవకపోవడం ఇందులోని ప్రత్యేకత. కుండకడిగే రోజు అందులోని పదార్థాన్ని కాస్త పక్కకు పెట్టి, కడిగిన కుండలో దాన్ని వేసి, మళ్లీ ఆ రోజు గంజి, అన్నం కలుపుతారు.

3 నీరాహారం.. చద్దన్నం తరహాలోనే తమిళనాడు, కేరళ ప్రాంతంలో నీరాహారంను చేసుకుంటారు. అయితే ఇది మన అన్నంలా ఘనపదార్థంలా కాకుండా జావ తరహాలో ఉంటుంది. దీన్ని బియ్యం లేదా జొన్నలతో చేస్తారు. మనలాగే బాగా వేడి ఉండే ఆ రాష్ట్రాల్లోనూ చలవ కోసం ఇలాంటి ఆహారాన్ని తీసుకుంటారు. అల్సర్లను తగ్గించే స్వభావం దీనికి ఉంటుందట. నిశినీర్, పులిచాతన్ని, సొరుతన్నిలాంటి రకరకాల పేర్లతో పిలుస్తారు.
ఎలా చేస్తారంటే?.. కొద్దిగా అనాన్ని ఒక గిన్నెలోకి తీసుకుని, అది మునిగేలా నీళ్లు పోసి మూతబెట్టి రాత్రంతా వదిలేయాలి. ఉదయం అయ్యాక నీళ్లలో ఉన్న అన్నాన్ని మెత్తగా మెదిపి, సన్నగా తరిగిన కొత్తిమీర, కరివేపాకు, పచ్చిమిరపకాయలు, ఉల్లిగడ్డ ముక్కలు వేయాలి. కాస్త ఉప్పు కూడా వేసి, కొద్దిగా నీళ్లు పోసి చిలికిన పెరుగు లేదా చిక్కటి మజ్జిగను కూడా జోడించాలి. ఇప్పుడు పదార్థాలన్నీ అన్నానికి పట్టేలా చేతితో నలుపుతూ కలపాలి. పల్చగా ద్రవ రూపంలో ఉండే ఈ నీరాగా(హా)రాన్ని గ్లాసుల్లో పోసుకుని పొద్దునపూట తాగుతారు.

4 రైస్ కంజి.ేసవి తాపాన్ని తట్టుకునేందుకు శరీరాన్ని సిద్ధం చేసే మరో రకం చల్ది అన్నం రైస్ కంజి. దీన్ని ఎక్కువగా కేరళలో చేసుకుంటారు. ఒడిశా, తమిళనాడుల్లో కూడా ఇదే పేరుతో దాదాపు ఇదే తరహా చల్ది అన్నాన్ని తయారు చేసుకుని తింటుంటారు. ఇది అజీర్తి, ఎసిడిటీలాంటి వాటిని తగ్గించి కడుపులోని హానికారక పదార్థాలను బయటికి పంపించేందుకు సాయపడుతుంది.
చేస్తారిలా..ముందురోజు మధ్యాహ్నం వండి పెట్టుకున్న అన్నాన్ని ఓ పెద్ద కప్పెడు.. మట్టిపాత్రలోకి తీసుకోవాలి. తర్వాత అందులో ఓ కప్పు మంచినీళ్లు పోయాలి. రాత్రంతా%ఔ% అంటే ఎనిమిది నుంచి పదిగంటల పాటు ఇలా వదిలేయాలి. ఈ సమయంలో అన్నం దాదాపు మొత్తం నీళ్లను పీల్చుకుంటుంది. ఇప్పుడు మట్టిపాత్రలో ఉన్న ఈ పదార్థాన్ని మిక్సీలో వేసి మరీ పేస్ట్ కాకుండా తిప్పాలి. దాన్ని మరో గిన్నెలోకి మార్చుకుని కాస్త ఉప్పు, ఓ అరకప్పు గట్టి పెరుగు కలుపుకోవాలి. పొయ్యి మీద చిన్న మూకుడు పెట్టుకుని, కొద్దిగా కొబ్బరినూనె వేసి పోపు గింజలు చిటపటలాడాక, కాస్త ఇంగువ వేయాలి. అందులోనే సన్నగా తరిగిన కరివేపాకు, కొత్తిమీర, ఉల్లిగడ్డలు, పచ్చిమిరపకాయలు వేసి తురిమిన అల్లాన్ని జోడించాలి. రవ్వంత ఉప్పు కూడా వేశాక%ఔ% ఈ పోపును ఇందాక మిక్సీ పట్టి పెట్టుకున్న మిశ్రమానికి కలుపుకొంటే రైస్ కంజీ సిద్ధమైనట్టే. ఆరు నెలల పిల్లలు మొదలు తొంభై ఏండ్ల పెద్దల దాకా ఎవరైనా దీన్ని హాయిగా తినొచ్చు. అల్పాహారంగానే కాదు, కొందరు మధ్యాహ్నం పూటా ఓ పట్టు పడతారు.

## పేదవర్గాలకు ఎర్రజెండానే అండా

- నిబద్ధతతో పనిచేసేది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలే
- సేవల ఫలితంగానే సిపిఐకి జనాదరణ
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- 30 మంది సిపిఐలో చేరిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 30 జూలై/అక్షరం న్యూస్ : పేదవర్గాలకు ఎర్ర జెండానే భరోసా అని, వారికి ఏ కష్టమొచ్చినా ఆదుకునేది సిపిఐనేనని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని గాజులరాజం బస్తి, లక్ష్మీదేవిపల్లికి చెందిన 30 మంది యువకులు బుధవారం సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. దీటి రాజా శ్రీనివాస్, మోడెం మోహన్ రావు, ఎండి అబ్దుల్ రహమాన్, హేమంత్ తదితరుల నాయకత్వంలో పార్టీలో చేరిన యువకులకు ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసేది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలేనన్నారు. ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని కృషితో నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా సాగుతోందని, ప్రజలకు కావాల్సిన మౌలిక అవసరాలను గుర్తించి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, పట్టణ నాయకులు ఎండి యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, బత్తుల సురేష్, గడ్డం ప్రభాకర్, గడ్డం సతీష్ బాబు, పల్నాటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ వేదికగా పేద ప్రజలకు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న యాజమాన్యం..

**రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరీరియల్ ట్రస్ట్ - రుద్రంపూర్ వారి సౌజన్యంతో**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 30 జూలై /అక్షరం న్యూస్ : శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ -ఖమ్మం మరియు యశోద హాస్పిటల్ హైదరాబాద్ వారు మెగా ఉచిత వైద్య శిబిరము నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్ లో 200 లకు పైగా పేదవారు ఉచిత సేవలను పొందారు. దానిలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకోన్న వారిలో ఏడుగురికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం గర్వించదగ్గ విషయం. 30-07-2025 రోజున కంటి ఆపరేషన్ పొందిన పేదవారు బుదరావుపేట బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ ఆవరణలో స్కూల్ యాజమాన్యానికి మరియు రాజ్ మహమ్మద్ జాన్ బి మెమెరీరియల్ ట్రస్ట్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## రామవరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ బీసీ సెల్ నాయకులు సత్యారాజ్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /30 జూలై/ అక్షరం న్యూస్ : రామవరం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు సత్యరాజ్ మృతి చెందడం చాలా బాధాకరం అని ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ తెలియజేసినారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ లో నీతి నిజాయితీ క్రమశిక్షణ కలిగిన నాయకుడు అని ఒక సామాన్య కార్యకర్త నుంచి బీసీ సెల్ జిల్లా నాయకుడిగా ఎదిగిన సత్యరాజ్ గారు అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ పార్టీ కార్యక్రమాల లో పాల్గొనేవారనివారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుతూ ఘన నివాళులు అర్పిస్తు ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు .ఈ కార్యక్రమం లో మల్లారపు కొమరయ్య,గుడివాడ రాము జెట్టి మోహన్ ,అచ్చ నాగరాజు , జానీ పాషా , పవన్, నజీర్ , వనం దాస్ గడ్డ మోహన్, నాగరాజు , బోధస్ కనకరాజు, చారి , భాను కమల్ , నాగేశ్వరరావు , పాషా , రమేష్ , శ్రీనివాస్ తదితర రామవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తాం





**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి/ కరీంనగర్,జులై 30 (అక్షరం న్యూస్)

రేషన్ కార్డు కలిగి ఉండాలన్న ప్రతి పేదోడి కళను సాకారం చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను మంజూరు చేసింది. బుధవారం రోజున చొప్పదండి మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డుల ఊసే లేకుండా పేదోళ్ల పొట్ట కొట్టారని, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా నియంత పరిపాలన కొనసాగించారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా పేదోడి కడుపు నింపాలన్న సంకల్పంతో సన్న బియ్యం పంపిణీ చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియని ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం 38 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైఅధికారులు, రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాధపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / 30 జూలై / అక్షరం న్యూస్ : పాల్వంచ మండలంలోని జగన్నాధపురం గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలు ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ గదులను పరిశీలించారు.అనంతరం ఆసుపత్రిలో విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర సిబ్బంది హాజరును పరిశీలించి, విధి నిర్వహణ పట్ల అలసత్వం ప్రదర్శించకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులను పర్యవేక్షిస్తూ , వారికి అందుబాటులో ఉన్న మందుల గురించి తెలుసుకున్నారు. రోగులతో ప్రత్యక్షంగా మట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? మందులు ఇస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పట్ల అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది అని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో నిబద్ధత చూపాలని ఆదేశించారు. అన్ని రకాల అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా స్టాక్ పూర్తయ్యేలోపే ముందుగానే ఇండెంట్ చేసి తెప్పించుకోవాలని సూచించారు. ఎక్స్‌పైర్ అయ్యే ఔషధాలపై అప్రమత్తంగా ఉండాలని, అవి ఆసుపత్రిలో నిల్వ ఉండకూడదని స్పష్టం చేశారు.ప్రత్యేకంగా వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, వైరల్ ఫీవర్ల చికిత్సకు అవసరమైన మందులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. గర్భిణీల వివరాలు నిబంధనల ప్రకారం ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డాక్టర్ రాజు, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య కీలక టెస్టు

- భారత జట్టు నెగ్గితే సిరీస్ 2-2తో డ్రా
- శార్దూల్ ఠాకూర్‌కు మొండిచేయి!?
- కుల్దీప్ యాదవ్ తుది జట్టులో చేరే వకాశం

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ భారత్ ఓడిపోకూడదంటే నిర్ణయాత్మక చివరి టెస్టులో నెగ్గాల్సి ఉంటుంది. ఓవల్ టెస్టులో భారత జట్టు నెగ్గితే సిరీస్ 2-2తో డ్రా అవుతుంది. లేకపోతే సచిన్ టెండూల్కర్ - అండర్సన్ ట్రోఫీని భారత్ కోల్పోక తప్పదు. భారత క్రికెట్ జట్టు 5వ టెస్ట్ మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం. టెస్ట్ సిరీస్‌లో చివరి టెస్ట్ లండన్‌లోని ఓవల్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతుంది. చివరి టెస్టులో భారత జట్టులో ప్లేయింగ్ 11లో చాలా మార్పులు ఉండవచ్చు. జస్ప్రీత్ బుమ్రా స్థానంలో మరో బౌలర్ ఆడతాడని మాజీ క్రికెటర్ వసీం జాఫర్ భావిస్తున్నాడు. ఇంగ్లాండ్ తో జరగనున్న 5వ టెస్టుకు వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11 టీమ్‌ను ప్రకటించాడు. మాజీ క్రికెటర్ వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11లో అన్షుల్ కంబోజ్‌కు ఛాన్స్ ఇవ్వలేదు. నాల్గవ టెస్ట్‌లో ఆ పేసర్‌కు అరంగేట్రం చేసే అవకాశం వచ్చింది. చివరి జట్టులో అర్ష్‌దీప్ సింగ్‌ను చేర్చాడు. అర్షదీప్ కనుక తుది జట్టులో అవకాశం దక్కించుకుంటే అతడి టెస్ట్ అరంగేట్రం అవుతుంది. ఇదే సిరీస్ లో ఇదివరకే సాయి సుదర్శన్, ఆకాష్ దీప్, అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం చేశారు. సాయి సుదర్శన్‌కు జాఫర్ తన లిస్టులో నమ్మకంతో అవకాశం ఇచ్చాడు. అతను నాల్గవ టెస్ట్ రెండవ ఇన్నింగ్స్‌లో ఖాతా తెరవకుండానే మొదటి ఓవర్‌లో డకౌట్ అయ్యాడు. సిరీస్ లో అరంగేట్రం మ్యాచ్ లోనూ తొలి ఇన్నింగ్స్ డకౌట్ తో మొదలుపెట్టాడు సాయి సుదర్శన్.

# ఎస్బిఐ కస్టమర్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే


**ఓదెల/ పెద్దపల్లి జూలై 30(అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రంలో బుధవారం ప్రజల సౌకర్యం కొరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్బిఐ కస్టమర్ సర్వీస్ సెంటర్ ను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌకర్యం అదేవిధంగా పెన్షన్ దార్లకు నిత్యం అందుబాటులో ఉండే విధంగా ఈ సెంటర్ పనిచేస్తుందని అదే కాకుండా గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు కూడా సులభంగా డబ్బులు తీసుకునే అవకాశం ఈ సెంటర్ ద్వారా కలుగుతుందని అన్నారు



**ఎస్ బీ ఐ బ్యాంకు ఏర్పాటుకు వినతిపత్రం**

ఓదెల మండల కేంద్రానికి ఎస్బిఐ బ్యాంకును ఏర్పాటు చేయాలని మాజీ ఎంపిటిసిలు బోడకుంట లక్ష్మి చిన్న స్వామి లు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు వినతి పత్రం ఇచ్చారు అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండా ఎస్బిఐ బ్యాంకు ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య బోడకుంట రాజన్న పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ తీర్థాల రాజా రామ్ జంగా కొమురయ్య అంబాల కొమురయ్య ఏఎంసి మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్ బైరి రవి అల్లం సతీష్ దాసరి కోటి మార్క సతీష్ కొంద్ర లక్ష్మణ్ రాచర్ల రమేష్ రేగుల సదానందం మాట్ల కుమార్ తాళ్లపల్లి సునీల్ కట్కూరి సమ్మిరెడ్డి ,రెడ్డి రజినీకాంత్ గోపతి ఎల్లయ్య గోపతి తిరుపతి రాచర్ల రాకేష్ అసంశెట్టి కృష్ణ గడిగొప్పుల నరేష్ బోడకుంట రామచంద్రం తోపాటు మాజీ ఎంపిటిసిలు సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న సన్నిధిలో ఎమ్మెల్యే తనయుడి జన్మదిన వేడుకలు.



**ఓదెల /పెద్దపల్లి జూలై 30(అక్షరం న్యూస్)**

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెలశ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తనయుడు గోపి కృష్ణ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి కి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు తనయుడు గోపికృష్ణ జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశామని ఈ సందర్భంగా గోపికృష్ణ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ మల్లికార్జున స్వామి వేడుకున్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ తీర్థాల రాజారా%శీ% నాగపురి రవి కంకణాల భాస్కర్ రెడ్డి బైరి రవి గౌడ్ రెడ్డి రజినీకాంత్ కొంద్ర లక్ష్మణ్ తాళ్లపల్లి శ్రీనివాస్ రాచర్ల రాకేష్ రేగుల సదానందం మాట్ల కుమారు మంద కొమురయ్య బండారి కుమార్ కాని గంటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలల, కళాశాల బస్ ల డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- పెద్దపల్లి డీసీపీ కరుణాకర్

**పెద్దపల్లి ప్రతినిధి జులై 30 అక్షరం న్యూస్‌బీ**



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని స్కూల్,కళాశాల యజమానులు , బస్ డ్రైవర్లకు అవగాహన సదస్సు కార్యక్రమం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని అడ్డగుంట పల్లి లోని ఆద్య బంకెట్ హాల్ లొ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ , గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై పలు ఆదేశాలు, సూచనలు చేశారు.స్కూల్, యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్ఫోన్లు ఉపయోగించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్ లలో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. బస్సుల్లో సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని డీసీపీ పేర్కొన్నారు.

**స్కూల్ బస్సు డ్రైవర్ లకు పోలీస్ వారి తరుపున ముఖ్యమైన సూచనలు చేశారు**

పిల్లల భద్రత కోసం మీరు ట్రాఫిక్ నియమాలను పాటించాలి,విద్యార్థులను ఎక్కించేటప్పుడు మరియు దించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి, బస్సును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సిగ్నల్స్ వద్ద, మూల మలుపుల వద్ద, ప్రధాన కూడల్లా వద్ద వేగాన్ని నియంత్రించండి.విద్యార్థుల భద్రత కోసం విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు మరియు దిగేటప్పుడు జాగ్రత్త వహించండి. బస్ పూర్తిగా ఆగిన తరువాత పిల్లలను ఎక్కించడం, దించడం కోసం ఒక వ్యక్తిని విద్యార్థులకు సహాయం గా ఏర్పాటు చేయాలి. బస్సును ప్రతిరోజూ తనిఖీ చేయండి. టైర్లు, బ్రేక్లు , ఇతర ముఖ్యమైన భాగాలను పరిశీలించండి. ఏవైనా సమస్యలు ఉంటే, వాటిని యాజమాన్యం కు చెప్పి వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోండి. విద్యార్థులను అప్రమత్తంగా ఉంచడం కోసం విద్యార్థులకు బస్సు భద్రతా నియమాల గురించి అవగాహన కల్పించండి. బస్సులో ప్రవర్తన ఎలా ఉండాలో వారికి చెప్పండి. విద్యార్థులు మీ బస్సులో సురక్షితంగా ప్రయాణించేందుకు మీరు బాధ్యత వహించాలి అనే విషయం గుర్తుంచుకోండి.మొదటగా ప్రథమ చికిత్స కిట్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచండి. బస్సులో అగ్నిమాపక యంత్రం ఉందని ఉంచుకోవాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండండి. సమయపాలన పాటిస్తూ సమయానికి బస్సును నడపడానికి ప్రయత్నించండి. విద్యార్థులతో ఓపిక, సహనం గా ఉంటూ మంచి ప్రవర్తన తో ఉండండి. పిల్లలకు ఏదైనా సమస్య తలెత్తితే, దానిని పరిష్కరించడానికి, యాజమాన్యం, తల్లితండ్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నించండి. మీకు అవసరమైనప్పుడు తగినంత విశ్రాంతి తీసుకోండి. బస్సులో భద్రత యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు ఎప్పటికప్పుడు గుర్తు చేయండి, అవగాహన కల్పించండి.ఈ సూచనలను అనుసరించడం ద్వారా, మీరు పాఠశాల బస్సును సురక్షితంగా నడపగలరు , విద్యార్థుల రక్షణ, భద్రత సురక్షితంగా ఉంటుంది.స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం మత్తులో స్కూల్ బస్సులు నడిపినట్లు గుర్తిస్తే అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని, ఏదైనా ప్రమాదం జరిగితే స్కూల్ యాజమాన్యం పైన కేసు నమోదు చేస్తామని తెలిపారు.

**రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తులపై నమోదు చేయు కేసులు శిక్షలు**

అతివేగంగా అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి ప్రమాదానికి గురి చేయడం వలన మరణం సంభవిస్తే 106(1) సిగ్నల్ జంప్ చేసిన సందర్భం, రాంగ్ రూట్ లో వెళ్ళిన సందర్భంలో మరణం సంభవిస్తే బలమైన సందర్భంలో 105అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడిపి ఒక వ్యక్తికి సాధారణ గాయాలు అయిన సందర్భంలో 125బలమైన గాయాలు అయిన సందర్భంలో 125 పట్టణ ప్రాంతంలో, రద్దీ ప్రదేశాలలో, సాధారణ సమయంలో అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడిపినచో సాధారణ గాయాలు అయిన సందర్భంలో 125 బలమైన గాయాలు అయిన సందర్భంలో 281 మైనర్ కి వాహనం ఇచ్చి ప్రమాదానికి గురి చేసినట్లయితే -180 డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపినట్లయితే -3 . మద్యం తాగి వాహనం నడినట్లయితే 185 ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడిపినట్లు అయితే 196 ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, మంథని సీఐ రాజు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు, గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, భూమేష్ అనూష, ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గా ఎస్సై వెంకటేష్ కమాన్పూర్ ఎస్సై ప్రసాద్ రామగిరి ఎస్సై శ్రీనివాస్, మంథని ఎస్ఐ రమేష్ ముత్తారం ఎస్సై నరేష్, స్కూల్స్ కళాశాల ప్రిన్సిపల్స్ ,డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10 నాటికి జిల్లాలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై-30 అక్షరం న్యూస్**

ఆగస్టు 10 నాటికి జిల్లాలో ప్రతి పంచాయతీ రాజ్ ఏఈ పరిధిలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రాబోయే 5 సంవత్సరాల వరకు ఎటువంటి పనులు చేపట్టాల్సిన అవసరం రాకుండా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తరపున మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని, స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కోడ్ ఇబ్బంది రాకుండా ముందస్తుగా పనులు గ్రౌండ్ చేసి పెట్టుకోవాలని, ఆగస్టు 10 నాటికి ప్రతి ఏఈ పరిధిలో మంజూరు చేసిన పనులు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు.జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పంపిణీ కుంభకోణం కేసు

**హైదరాబాద్‌లో పలుచోట్ల ఇడి దాడులు**

హైదరాబాద్,జూలై30 అక్షరం న్యూస్

గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో హైదరాబాద్‌లోని ఆరుచోట్ల ఈడీ సోదాలు చేపట్టింది. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, ప్రధాన నిందితుడు మొయినుద్దీన్, పలువురి ఇళ్లలో అధికారులు తనిఖీలు చేశారు. తొలుత ఈ కుంభకోణంపై ఏసీబీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. గొర్రెల పంపిణీతో రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. 2015లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేల మంది లబ్ధిదారులకు సుమారు రూ.4వేల కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు- గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకంలో మొదటి నుంచి అధికారులు, దళారులు కుమ్మక్కయి నిధులు స్వాహా చేసినట్లు- ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. కొంత మంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి, ఆ నిధుల్ని ఈ ముఠా స్వాహా చేసింది. ఈ నిధుల్ని బినామీ ఖాతాల్లోకి మళ్లించి అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు వెల్లడైంది. ఈ కుంభకోణంలో కొందరు పెద్దల పాత్ర కూడా ఉన్నట్లు- ఏసీబీ, ఈడీ అనుమానిస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో 10 చోట్ల ఈడీ దాడులు కొనసాగుతుండటం హాట్ టాపిక్‌గా మారింది. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఈడీ సోదాలు చేపట్టింది.

# ‘అక్షరం న్యూస్ ఎఫెక్ట్”

- హనుమంతుని పేటలో స్వశక్తి సంఘాల లావాదేవీలపై ఆడిట్ అధికారుల విచారణ

పెద్దపల్లి ప్రతినిధి జులై 30 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో స్వశక్తి సంఘాల బ్యాంకు లావాదేవీలు, రుణాలపై జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆడిట్ అధికారులు విచారణ ప్రారంభించారు. “స్వశక్తి సంఘాల పేరుతో బ్యాంకు రుణాలు, హనుమంతుపేటలో వివో ఏ నిర్వాకం” అనే శీర్షికనం అక్షరం దినపత్రికలో ఈనెల 27వ తేదీన సభ్యురాళ్ల పేరుతో రుణాలు తీసుకొని సొంతానికి వాడుకున్న వివో ఏ కలీం అంశంపై సమగ్ర వార్త కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన జిల్లా గ్రామీణ అభవృద్ధి సంస్థ అధికారీ కాలిందిని హనుమంతుని పేట గ్రామంలో స్వసక్తి సంఘాల లావాదేవీలపై రుణాలపై సమగ్ర ఆడిట్ జరిపి నివేదిక సమర్పించాలని జిల్లా ఆడిట్ మేనేజర్లను ఆదేశించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం మండలంలోని హనుమంతుని పట గ్రామంలో గల సుమారు 6 స్వశక్తి సంఘాల లావాదేవీలకు సంబంధించి రికార్డులను పరిశీలించి ఆడిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ మేనేజర్లు సదాశివ, గోవర్ధన్ హాజరై రిజిస్టర్లను పరిశీలించి రికార్డులను ఆడిట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తి ఆడిట్ నిర్వహిస్తే తప్ప ఇందులో జరిగిన అవకతవకలు బయటకు వస్తాయని తెలిపారు.





అక్షరం

స్వశక్తి సంఘాల పేరుతో బ్యాంక్‌లో రుణాలు

## మెప్మా ఆధ్వర్యంలో వివిధ ఉత్పత్తుల ప్రదర్శన





**హుస్నాబాద్/సిద్దిపేట జులై (అక్షరం న్యూస్)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వందరోజుల ప్రణాళికలో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా )ఆధ్వర్యంలో బుధవారం రోజున మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకాలకు ప్రత్యేక ఫెస్టివల్ స్టాల్ ను నిర్వహించారు. ఈ వేడుకల ప్రదర్శనను మున్సిపల్ ఆఫీసు ఆవరణలోని ఏర్పాటు చేశారు. మహిళా సంఘాల సభ్యులు తాము తయారుచేసిన వివిధ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ ఉత్పత్తులలో పిండి వంటలు, ప్లేట్స్, కప్స్, కూరగాయలు,తట్టబుట్టలు, గాజులు, డ్రెస్ మెటీరియల్ మొదలగు తదితర వస్తువులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టీ మల్లికార్జున్ మెప్మా అధికారులు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి.. 230 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం

- **స్కిల్ డెవలప్మెంట్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక విద్యలో నిపుణలు కావాలి..... ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్**





**జ్యోతి నగర్ జులై 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అన్ని పాఠశాలలో స్కిల్ డెవలప్మెంట్ తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్( ఏఐ) నీ అందుబాటులోకి తీసుకు వస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ అన్నారు. బుధవారం ఎన్టిపిసి జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో 10 వ తరగతి విద్యార్థుల కోసం క్యూ ఆర్ కోడ్ పుస్తకాలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉండే విధంగా విద్యాబోధనను ఇస్తున్నామని అన్నారు స్కిల్ డెవలప్మెంట్ ఏఐ లతో కూడిన సౌకర్యాలను కల్పిస్తున్నామని, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతూ ఉన్నత స్థాయికి ఏది చదువు లలో రామగుండం కు రామగుండం కు గర్వకారణం ఉండే విధంగా ఎదగాలని కోరారు, స్థానిక పరిశ్రమల సహకారంతో సింగరేణి ఎన్టీపీసీ హై స్కూల్ ల లో అదనపు సౌకర్యాలను కల్పిస్తున్నామని అంతేకాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరో రెండు నెలల్లో రామగుండంలో 230 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ప్రారంభించబోతున్నామని తెలిపారు అన్ని పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని వివరించారు ఇకనుండి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సింగరేణి జిఎం లలిత్ కుమార్, ఏసీపి మడత రమేష్, రామగుండం ఎంఈఓ జింక మల్లేశం అంతర్గం పాలకుర్తి ఎం ఈ ఓ లు విమల, ఏకాంబరం, హెచ్ఎం జయరాజ్ తో పాటు నాయకులు మహంకాళి స్వామి, దీటి బాలరాజ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# జన్నారంలో సైబర్ మోసాల ముఠా అరెస్ట్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జన్నారం మండలం, రాఘవేంద్ర చిత్రమందిరం సమీపంలోని అద్దె గదిలో సాగుతున్న సైబర్ మోసాల కేంద్రాన్ని పోలీసులు గుర్తించి, నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. టెలి సమాచార శాఖ, తెలంగాణ సైబర్ భద్రత విభాగం మరియు రామగుండం పోలీసులు సంయుక్తంగా ఈ తనిఖీ చేపట్టారు. ఈ ఆపరేషన్‌ను రాష్ట్ర పోలీస్ మహానిర్దేశకురాలు శ్రీమతి శిఖా గోయల్ మరియు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు నిర్వహించారు.

**అరెస్టైన నిందితుల వివరాలు:**

1. యాంద్రాపు కామేష్ (వయసు 24), పార్వతీపురం, మన్యం జిల్లా, ఆంధ్రప్రదేశ్
2. బావు బాపయ్య (వయసు 43), లక్ష్మీపూర్ గ్రామం, గొల్లపెల్లి మండలం
3. బావు మధుకర్ (వయసు 32), లక్ష్మీపూర్ గ్రామం
4. గోట్ల రాజేష్ (వయసు 40), కిష్టాపూర్ గ్రామం, జన్నారం మండలం

**నేరానికి పాల్పడ్డ విధానం:**

బావు బాపయ్య విదేశంలోని కాంబోడియా దేశంలో పనిచేస్తూ పాలవలసల సాయి కృష్ణ అనే వ్యక్తితో పరిచయమయ్యాడు. అతని సూచనలతో జన్నారం ప్రాంతంలో ఒక అద్దె గదిని ఏర్పాటుచేసి, సైబర్ మోసాలకు ఉపయోగించే పరికరాలు %-% జాలతంతులు, నకిలీ గుర్తింపులపై మించిపోయిన టెలిఫోన్ నంబర్లు, తక్కువ ధరతో కొనుగోలు చేసిన యంత్రాలు %-% అన్నీ సిద్ధం చేశారు.వీరు వాడిన మాయా మార్గాల్లో ముఖ్యమైనవి: ఆధారాలు లేని వందల సంఖ్యలో ఫోన్ నంబర్లు, అనుమతి లేని నెట్ వాహక పరికరాలు, వ్యక్తిగత సమాచారాన్ని దోచే విధానాలు. ఈ మోసాలకు ప్రధాన నాయకుడిగా ఉన్న సాయి కృష్ణ, నిందితులకు నెలకు ముప్పై వేల రూపాయలు పారితోషికంగా ఇచ్చేవాడు.యాంద్రాపు కామేష్ అనే యువకుడిని వేటాడి, ఉద్యోగం పేరుతో ఈ ముఠాలో చేర్చారు. అతను మరిన్ని నకిలీ ఆధారాలపై రెండు వందల ఫోన్ నంబర్లను కొనుగోలు చేసి, ఆ వ్యవస్థను నడిపించడానికి పూరకంగా వ్యవహరించాడు.

**పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు:**

మొబైల్ నంబర్లు (టెలిఫోన్ కార్డులు) %-% 260కి పైగాజాలతంతులు, నెట్ పరికరాలు, విద్యుత్ నిల్వబుట్టలుచేతి ఫోన్లు 3ఒక ద్విచక్ర వాహనం

**క్రమశిక్షణతో తనిఖీలు నిర్వహించిన అధికారులు:**

ఆర్. ప్రకాష్ సహాయ పోలీసు అధికారి, మంచిర్యాల డి. వెంకట రమణ రెడ్డి ఉపాధికారి, సైబర్ నేర విభాగండి. రమణమూర్తి మండల అధికారి, లక్షెట్టిపేటఅలెన్ అనురాగ్ భద్రత అధికారి, టెలి సమాచార శాఖ చల్లా కృష్ణమూర్తి నేర పరిశోధకుడు, సైబర్ విభాగంఎన్. శ్రీనివాస్ సైబర్ నేర విభాగం అధికారిజి. అనూష ఉపాధికారి, జన్నారంజి. సురేశ్ ఉపాధికారి, లక్షెట్టిపేటమహమ్మద్ తహ్సీన్ ఉద్దీన్ ఉపాధికారి, దండేపల్లిఈ నిందితులను చాకచక్యంగా అరెస్ట్ చేసిన పోలీసులను రామగుండం కమిషనర్ మరియు మంచిర్యాల ఉప కమిషనర్ అభినందించారు. ఇంకా ఈ ముఠా అంతర్జాతీయ మోసాలకు పాల్పడిన అనుమానంతో లోతైన విచారణ కొనసాగుతోంది.

## గ్రంధాలయంలో వైఫై సేవలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 30 జూలై/ అక్షరం న్యూస్ : స్థానిక నూతన గ్రంథాలయంలో వైఫై సేవలు అందుబాటులోకి వచ్చాయి. పోటీ పరీక్షలకు సిద్ధపడే వారు, పాఠకుల కోసం ఈ వైఫై సేవలను గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు బుధవారం సమకూర్చారు. వైఫై సదుపాయం లేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో విద్యార్థులు పాఠకులు చైర్మన్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన గ్రంథాలయం పై ఆధారపడి చదువుకునే వారి కోసం అప్పటికప్పుడే వైఫై సేవలను అందుబాటు లోకి తీసుకొచ్చారు. సమస్యను చెప్పగానే సహృదయంతో అర్థం చేసుకొని వైఫై సౌకర్యాన్ని కల్పించిన చైర్మన్ వీరబాబుకు గ్రంథ పాలకురాలు జి మణిమృదుల విద్యార్థినీ విద్యార్థులతో పాటు పాఠకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## హిందీ చిత్రాల గురించి పెద్దగా తెలియదు: మురుగదాస్

వైవిధ్యమైన కథలను ప్రేక్షకుల ముందుకుతీసుకురావడంలో ముందుంటారు దర్శకుడు మురుగదాస్. ప్రస్తుతం శివకార్తికేయన్ ప్రధాన పాత్రలో 'మదరాసి'ని రూపొందిస్తున్నారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. హిందీ సినిమాల విషయంలో తనకు ఏమీ తెలియదని అన్నారు. ఈ విషయంలో తాను దివ్యాంగుడనని ఒప్పుకున్నారు.

మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్‌ఖాన్ హీరోగా ఇటీవల వచ్చిన 'సికందర్' ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన స్పందించారు. భాష విషయంలో తాను కొంత గందరగోళానికి గురైనట్లు- తెలిపారు. నా మాతృభాష (తమిళ్)లో ప్రాజెక్ట్‌లు చేయడం నాకు సులువు. బలంగా కూడా అనిపిస్తుంది. ఇక్కడి వారికి ఏ కథ నచ్చుతుందో నాకు తెలుసు. సోషల్ మీడియాలో డైలాగులు, వైరలయ్యే క్యాప్షన్‌లపై నాకు అవగాహన ఉంటుంది. యువతకు ఏం నచ్చుతుందో తెలుస్తుంది. ఇతర భాషల విషయంలో ఇది పూర్తి భిన్నంగా ఉంటుంది. నా స్క్రిప్ట్, స్క్రీన్‌ప్లేలపై మాత్రమే ఆధారపడాలి. తెలుగులో కొంతవరకూ ఫర్వాలేదు. కానీ, హిందీ విషయంలో నాకు ఏమీ అర్థం కాదు. నేను స్క్రిప్ట్ ఇస్తాను. దాన్ని వాళ్లు ఇంగ్లిష్‌లోకి తర్వాత హిందీలోకి అనువదిస్తారు. నేను రాసుకున్న సన్నివేశంపై నాకు ఒక ఆలోచన ఉంటుంది. కానీ, తెరకెక్కించే సమయానికి డైలాగుల విషయంలో గందరగోళం ఏర్పడుతుంది. అందుకే హిందీ చిత్రాలకు వర్క్ చేసే సమయంలో నేను దివ్యాంగుడిని అవుతానని మురుగదాస్ వివరించారు. శివ కార్తికేయన్ - మురుగదాస్ కాంబోలో పాన్ ఇండియా స్థాయిలో 'మదరాసి' తెరకెక్కుతోంది. రుక్మిణీ వసంత్ కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటు-న్న ఈ మూవీని సెప్టెంబరు 5న విడుదల చేయనున్నారు. ఈ సినిమాకు అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరించారు.

## మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /30 జూలై /అక్షరం న్యూస్ : పాల్వంచ మండలం తోగ్గూడెం మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించి ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీరు చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ప్లాంట్ లో గ్రిడ్ నుండి నీటి ప్రవాహం, నీటి నిల్వ సామర్థ్యం, రోజువారి మండల డిమాండ్, గ్రామాల వారిగా నీటి సరఫరా స్థితిగతులను తదితర అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్లో వివిధ దశల్లో అమలవుతున్న నీటి శుద్ధి ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ప్రతి దశలో చేపడుతున్న పరీక్షలు, శుద్దీకరణ పద్ధతులు మరియు ల్యాబ్ పరీక్షల ప్రమాణాలను గురించి అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ నిర్వహణలో ఉన్న సాంకేతిక పరికరాలు, ఫిల్టర్ల పనితీరు మరియు కెమికల్ డోసింగ్ గురించి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో నీటి కాలుష్యం పెరుగుతుందని దానికి అనుగుణంగా, నీటి శుద్ధి పరీక్షలు నిర్వహించి పరిశుభ్రమైన నీరు సరఫరా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. వాటర్ ఫిల్టర్ బెడ్ భవనం పైన సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వాటర్ ప్లాంట్ ఆవరణంలో ఖాళీ ప్రదేశం అధికంగా ఉన్నందువలన ఆదాయాన్ని చేకూర్చే మొక్కలను నాటాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ నలిని, పాల్వంచ తాసిల్దార్ ధారా ప్రసాద్, మిషన్ భగీరథ గ్రిడ్ డి ఈ సాయి, ఏఈ వెంకటేష్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రఘువంశీ స్టోరీ ఆధారంగా...

**హనీమూన్ ఇన్ షిల్లాంగ్ మూవీ**

మేఘాలయలో హనీమూన్ హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఉదంతం ఆధారంగా బాలీవుడ్ సినిమా తీయనున్నారు. ఈ కేసులో వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని, అందుకే సినిమా తీసేందుకు తాము ఆమోదం తెలిపామని రాజా రఘువంశీ కుటుంబసభ్యులు చెప్పారు. బాలీవుడ్ దర్శకుడు ఎస్పీ నింబావత్ డైరెక్షన్‌లో 'హనీమూన్ ఇన్ షిల్లాంగ్' పేరుతో సినిమా తెరకెక్కనుంది. షూటింగ్ కోసం ఇప్పటికే ఏర్పాట్లు- చేస్తున్నట్లు- నింబావత్ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘోరాలు జరగకూడదనే ఉద్దేశంతో ఈ సినిమా తీసేందుకు సిద్ధమయ్యామన్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయని చెప్పారు. 80 శాతం చిత్రాన్ని ఇండోర్‌లో, 20 శాతం సీన్లు మేఘాలయలో తెరకెక్కిస్తామని తెలిపారు. అయితే నటీ-నటు-ల వివరాలను ఆయన ఇంకా వెల్లడించలేదు. ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ ఈ ఏడాది మే 11న సోనమ్ రఘువంశీని వివాహం చేసుకున్నాడు. కొత్త దంపతులు హనీమూన్ కోసం మే 20న మేఘాలయ వెళ్లారు. ఆ తర్వాత ఇద్దరూ కనిపించకుండా పోయారు. పదకొండు రోజుల తర్వాత పోలీసులు రాజా రఘువంశీ మృతదేహాన్ని లోయలో గుర్తించారు. పోలీసులు అనుమానాస్పద మరణంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. జూన్ 7న ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో రోడ్డు పక్కన డాబా వద్ద సోనమ్ రఘువంశీ ప్రత్యక్షమైంది. గుర్తుతెలియని వ్యక్తులు తనను కిడ్నాప్ చేస్తే తప్పించుకుని వచ్చానని పోలీసులకు తెలిపింది.

## జిల్లాలో ఆర్టిఐ అమలుపై రాష్ట్ర కమిషనర్ల పర్యటన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/30 జూలై/ అక్షరం న్యూస్ :**

సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, దేశాల భూపాల్ మరియు బోరెడ్డి అయోధ్య రెడ్డి జిల్లా పర్యటన చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ రెండు రోజుల పర్యటనలో భాగంగా, జూలై 31 (గురువారం) ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు అన్ని శాఖల ప్రజా సమాచార అధికారులు ( పి ఓ ఐ లు) మరియు అప్పిలేట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని, అలాగే మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అప్పీలు దారుల తో విచారణ కలెక్టర్ పేర్కొన్నారు. ఆగస్టు 1 (శుక్రవారం) ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు మరో విడత ఆర్టీఐ అప్పీల్ విచారణలు జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడతాయని వివరించారు. ఈ సందర్భంగా, అన్ని శాఖల పి ఐ ఓ లు మరియు అప్పిలేట్ అధికారులు 6(1) కింద దాఖలైన ఆర్టీఐ దరఖాస్తుల రసీదులు, ప్రశ్నలు, సమాధానాలు, అవసరమైన పాయింట్‌వారీ కౌంటర్ సమాచారంతో విచారణలకు తప్పకుండా హాజరుకావలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. అన్ని విభాగాల పి ఐ ఓలు మరియు ఏ ఏ లు ఇంటరాక్షన్ సెషన్‌కు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.సమాచార హక్కు చట్టం అమలులో పారదర్శకత పెంపొందించడంలో భాగంగా, ప్రతి కార్యాలయంలో ఆర్టీఐ బోర్డులను మార్గదర్శకాల ప్రకారం నవీకరించి, ప్రదర్శించాలనీ, ఇందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి, నడిచే మొక్క కావాలి

- **రామవరం టూ టౌన్ సి.ఐ ప్రతాప్, సి పి ఐ.కార్యధర్శి సాభిర్ పాషా.**






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /30 జూలై/ అక్షరం న్యూస్ :**

చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా, ఇది జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో నడిచే చిన్న పిల్లలు సంస్థ.ఈ సంస్థ 6 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించడానికి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది దైవభీతి ఆధారా సత్ సమాజ నిర్మాణానికి కృషి చేస్తుంది దేశంలో పట్ల అంకితభావం, సమాజం లో మంచి అలవాట్లు పెంచే కార్యక్రమంలు చెపడుతుంది.ఇస్లాం పర్యావరణ పరిరక్షణ కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా దేశ వ్యాప్తంగా చేపట్టిన మిషన్ ప్లాంటేషన్ లో భాగం గా ఈ రోజు కొత్త గూడెం కార్పోరేషన్ 12 వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఇందులో ముఖ్య అతిథిలుగా భారత్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి సాబిర్ పాషా, టూ టౌన్ సిఐ ప్రతాప్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యత కూడా బోధిస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షణ బాధ్యత అప్పగించినా జమాతే ఇస్లామి హింద్ వారికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా. పిల్లలు మాట్లాడుతూ దివ్య ఖుర్‌ఆన్ లో “మేము ఈ సృష్టిని సమ తుకంగా సృష్టించినట్లు, ఆ సమతుల్యాన్ని భంగపరచకండి “ అని సెలవిచ్చాడు అల్లాహ్. ప్రళయం ముంచుకు వస్తుంది అని తెలిసిన మీ చేతిలో ఒక మొక్క ఉంటే దానిని నాటి వేయమని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు.భూమి మీద ఒక మొక్క నాటితే అల్లాహ్ స్వర్గం లో ఒక మొక్క నాటుతాడు అని తెలిపి మొక్కలు పెంచేలా 1500 సంవత్సరాల క్రితమే ప్రోత్సహించారు.అనవసరంగా చెట్టు ఆకు కూడా తెంచ రాదని, ప్రవహించే నది పక్కనే ఉన్న నీటిని వృధాగా ఖర్చు చేయరాదని హెచ్చరించారు. ఈ బోధనలను సర్వ వ్యాప్తి చేసి పర్యావరణ పరిరక్షణ కోసం “చేతులు మట్టిలో మనసులో దేశం ప్రేమ “ అన్న నినాదం తో చిన్న నాటి నుంచే పిల్లల్లో అవగాహన కలిగించడం కోసం దేశ వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాం తెలిపారు.కేవలం మొక్కలు నాటకమే కాదు దేశం పట్ల ప్రేమ కూడా పెంపోందించే పని చేస్తున్నట్లు తెలిపారు.ఈ సంవత్సరం జూన్ నుంచి జూలై మాసం లో దేశ వ్యాప్తంగా లక్ష చెట్లు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకుంది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి పిల్లవాడు తాము చదివే పాఠశాలల్లో, తాము నివసిస్తున్న వీధి లో, మసీదుల్లో ఒక మొక్కను నాటి దానిని పరిరక్షణ చేసే బాధ్యత తీసుకునేలా చేయడం జరిగింది అని తెలిపారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం చిన్నారులు చేసిన ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా రుద్రం పూర్ మరియు రామవరం జమాతే ఇస్లామి శాఖా వారి ఆధ్వర్యంలో (సి ఐ. ఓ.) స్థానిక సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో. పిల్లలు మొక్కలు నాటారు .ఈ కార్యక్రమంలో జమాత్ అధ్యక్షుడు మాజిద్ రబ్బానీ,. సభ్యులు అబ్దుల్ బాసిత్, షమీం, అజ్మత్, పర్వీన్ సుల్తానా, ఇర్ఫాన్, జావిద్, సుధాకర్ టీచర్లు . తదితరులు పాల్గొన్నారు .

# సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్





- **రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ నేరాలపై పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /30 జూలై/ అక్షరం న్యూస్ :**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సుజాత నగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్ఐ ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనాలు, భూములకు రక్షణ కోసం చర్యలు చేపట్టాలి





**భూక్యా రమేష్.**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు.**

**కమ్యూనిటీ హాల్ చుట్టూ శ్రమదానం చేసిన సిపిఎం కార్యకర్తలు, స్తానిక ప్రజలు.**

**బస్తీలలో ఉన్న మున్సిపల్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 30 జూలై/ అక్షరం న్యూస్ :**

కొత్తగూడెం పట్టణ పరిధిలో ఉన్నటువంటి బస్తీలలో సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ బస్తి లో ఇందిరమ్మ కమ్యూనిటి హాల్ చుట్టూ ఉన్న చెత్తా, చెదారాన్ని సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు స్థానిక ప్రజలు శ్రమదానం చేసి శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ప్రజలకోసం భవనాలు నిర్మించి, గాలికి వదిలేసినట్లు గా ఉన్నారని విమర్శించారు. భవనాలు అన్ని నాసిరకంగా ఉన్నాయని, ప్రజలకు ఉపయోగం లేని విధంగా భవనాలు నిరుపయోగంగా ఉన్నాయని , వాటిని శుభ్రం చేసి, మౌలిక వసతులు కల్పించాలని ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని అధికారులని , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజానీకం నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలనీ డిమాండ్ చేశారు. ప్రధానంగా బస్తీలో ఉన్న డ్రైనేజీలు నెలల తరబడి శుభ్రం చేయట్లేరని ,చెట్లు, చెత్తాచెదారంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, బస్తీలలోకి చెత్త ఎత్తే బండ్లు కూడా సమయానికి రావడం లేదని, కిన్నెరసానీ మంచినీరు పైపులు పగిలిపోయాయని వాటిని మరమ్మత్తులు చేసే వారు రావడంలేదని, తదిత తదితర సమస్యలను సిపిఎం నాయకత్వానికి వివరించడం జరిగింది. కొత్తగూడెం పట్టణంలో మున్సిపాలిటి గా మొనటి వరకు ఉందని , ఇప్పుడు కార్పొరేషన్ ఏర్పాటు అయిందని,అభివృద్ధి కోసమే కృషి చేస్తున్నామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం ,ప్రజా ప్రతినిధులు వారి మాటలన్నీ నీటి మూటలుగా ఉన్నాయని విమర్శించారు నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అధికారులు, సంబంధిత సిబ్బంది పరిష్కరించడం లేదని ఆయన విమర్శించారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డ్రైనేజీ చెట్లు శుభ్రం చేసి , రోజువారి పేరుకుపోతున్న చెత్తను ఏరోజుకారోజు తీసివేసే ప్రణాళిక బద్ధమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులని డిమాండ్ చేశారు. వర్షకాలంలో ప్రజలకు ఆరోగ్య సమస్యలు తీవ్రతరం అవుతాయని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు సైతం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని అధికారం ఉంటేనే ప్రజల వద్దకు వెళ్తున్నారనీ, అధికారం లేకుంటే ప్రజలను విస్మరించి వారి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారన్నారు. పార్టీ ల పేరు చెప్పుకుని నాయకులను ప్రజలు గమనిస్తూనే ఉండాలని ఆయన అన్నారు . ఎన్నికలప్పుడే వచ్చి వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకొని ,గెలిచినాక ప్రజలకు ముందు వచ్చే పార్టీలను ,ప్రజాప్రతినిధులను బుద్ధి చెప్పాలని ప్రజలకు హిత బోధన చేసారు. బస్తిలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు . స్థానిక మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ పర్యటనలో సిపిఎం సీనియర్ నాయకులు ఎన్ఎస్ రాజు ,సిపిఎం శాఖ కార్యదర్శి గూగులోత్ సక్రాం, గిరి, విజయమోహన్ ,అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి లేబర్ అధికారిని బదిలీ చేయాలి

**పెద్దపల్లి టౌన్ జూలై 30 అక్షరం న్యూస్**

పెద్దపల్లి అసిస్టెంట్ లేబర్ అధికారి హేమలతను తక్షణమే బదిలీ చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు ఈమేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బొంకరి కైలాసం మాట్లాడుతూ కార్మిక శాఖ ఉన్నతాధికారులకు పిర్యాదు చేసినట్లు బొంకూరి కైలాసం తెలిపారు పెద్దపల్లి జిల్లాలోని వివిధ మండలాల పరిధిలో భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని వారికి లేబర్ కార్డులు ఇవ్వడంలో ఇక్కడి అసిస్టెంట్ లేబర్ అధికారి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు లేబర్ కార్డులు ఇవ్వకపోవడంతో ఎందరో అసంఘటిత రంగ కార్మికులకు అన్యాయం జరుగుతోందని లేబర్ కార్డుల ద్వారా రావాల్సిన బెనిఫిట్స్ అందడం లేదన్నారు హేమలత బదిలీ చేసేవరకు పోరాడుతామని అందుకు గాను కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు కమిటీ




మెంబర్లుగా బొంకూరి కైలాసం కన్నం లక్ష్మణ్ శంకనపల్లి లక్ష్మణ్ కోటగిరి పాపయ్య బొంకూరి రాములు అడ్లూరి ఈశ్వర్ పెర్క రాజేందర్ కత్తెరపాక ఎల్లయ్య ఉప్పులేటి మొండయ్య ఆరేపల్లి క్రాంతి కుమార్ లను ఎన్నుకున్నారు